# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 13, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -12 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## రోదసి నుంచి డేగ కన్ను... భారత నిఘా సామర్థ్యానికి కొత్త బలం



2

- మే 18న ఇస్రో 'రిశాట్-1బి' ప్రయోగం
- మే 18న శ్రీహరికోట నుంచి ఇస్రో రిశాట్-1బి ప్రయోగం
- సి-బ్యాండ్ రాడార్‌తో అన్ని వాతావరణాల్లోనూ స్పష్టమైన చిత్రాలు
- ఇతర ఉపగ్రహాలతో కలిసి సమగ్ర భూ పరిశీలన వ్యవస్థ ఏర్పాటు

## కశ్మీర్ వివాద పరిష్కారానికి భారత్, పాక్‌లతో కలిసి పనిచేస్తా: డొనాల్డ్ ట్రంప్



- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తానని ప్రకటన
- భారత్, పాక్ నాయకత్వాన్ని ప్రశంసించిన అమెరికా అధ్యక్షుడు

2లో

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది: రాజ్ నాథ్ సింగ్



- పౌరులకు హాని కలిగించలేదన్న రాజ్ నాథ్
- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనమన్న రాజ్‌నాథ్
- లక్నోలో బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రం ప్రారంభం

## ఆపరేషన్ సిందూర్ విక్రమ్ మిస్రీపై ట్రోలింగ్ ను ఖండించిన ఒవైసీ



2

- పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ప్రకటన తర్వాత మిస్రీ లక్ష్యంగా ట్రోలింగ్
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీకి అండగా ఒవైసీ
- ప్రభుత్వ నిర్ణయాలకు ఉద్యోగులను నిందించొద్దని వెల్లడి

# టీజీ ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్

- తెలంగాణ ఎప్ సెట్-2025 ఫలితాలు విడుదల...
- తొలి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు కైవసం
- ఇంజినీరింగ్‌లో అబ్బాయిలదే హవా
- ఇంజినీరింగ్‌లో పల్లా భరత్‌చంద్రకు, అగ్రికల్చర్-ఫార్మాలో సాకేత్‌రెడ్డికి ప్రథమ ర్యాంకు





2లో

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఎప్‌సెట్) 2025 ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి అధికారులు ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో ఈ ఏడాది బాలురు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మొదటి పది ర్యాంకులనూ వారే కైవసం చేసుకోవడం విశేషం. అంతేకాకుండా, ఇంజినీరింగ్‌లో తొలి మూడు అత్యున్నత స్థానాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు దక్కించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు

## కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ



వివరాలు 2లో..

- భారత్-పాక్ కాల్పుల విరమణ
- పార్లమెంటు సమావేశానికి రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్
- ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి,



2

## సరిహద్దు రాష్ట్రాల నుంచి ఢిల్లీలోని తెలంగాణ భవన్ కు చేరుకుంటున్న తెలంగాణ వాసులు

- సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు
- సరిహద్దు రాష్ట్రాల్లోని తెలంగాణ పౌరులకు అండగా ఢిల్లీలోని తెలంగాణ భవన్
- ఇప్పటివరకు 86 మందికి ఆశ్రయం, 26 మందిని స్వస్థలాలకు తరలింపు

## తనను టర్కీ పోనివ్వలేదంటూ ముంబైలో పోలీసులకు ఫిర్యాదు చేసిన కేఏ పాల్



2

## ప్రధాని మోదీ నివాసంలో మరోసారి హై లెవల్ మీటింగ్

- కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించిన పాక్
- సమీక్ష చేపట్టిన ప్రధాని మోదీ
- మోదీ నివాసంలో సమావేశానికి
- రాజ్ నాథ్, జై శంకర్, దోవల్ హాజరు
- హాజరైన సీడీఎస్, త్రివిధ దళాల అధిపతులు



2

# మోదీ మా నమ్మకాన్ని కోల్పోయారు.. నెటిజన్ల మిశ్రమ స్పందన


- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- కొందరు స్వాగతిస్తే.. మరికొందరు మండిపాటు
- పాకిస్థాన్‌ను నమ్మొద్దంటున్న నెటిజన్లు
- మోదీ తన జీవితంలో అతిపెద్ద తప్పు చేశారంటూ ఆగ్రహం
- సోషల్ మీడియాలో భిన్న స్వరాలు

వివరాలు 2లో..



న్యూఢిల్లీ : ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రస్థాయిలో చెలరేగిన సైనిక ఘర్షణలకు తెరదించుతూ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి. ఈ విషయాన్ని భారత్ అధికారికంగా ప్రకటించింది.

## ప్రాణాంతక బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న టెన్త్ స్టేట్ ర్యాంకర్




2

- ఛత్తీస్‌గఢ్ పదో తరగతి ఫలితాల్లో
- ఇషికా బాలా ప్రథమ స్థానం
- 99.17 శాతం మార్కులు సాధించిన వైనం
- ఏడాదిపాటు చదువుకు దూరమైనా తల్లిదండ్రుల
- ప్రోత్సాహంతో మళ్లీ పుస్తకాలు పట్టిన ఇషికా

# జగన్ పాలనలో మద్యపాన సంబంధ లివర్ జబ్బులు రెట్టింపయ్యాయి

- రోగ్యశ్రీ డేటాలో ఆందోళనకర వాస్తవాలు
- పెరిగిన కాలేయ వ్యాధుల బాధితులు
- 2019-24 మధ్య కాలంలో 100 శాతం పెరిగిన లివర్ జబ్బులు
- 892 శాతం పెరిగిన నరాల వ్యాధులు



వివరాలు 2లో..

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో (2019-2024) మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య అంతకు ముందు ఐదేళ్లతో పోలిస్తే రెట్టింపు అయినట్లు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ

# అశ్రునయనాలతో వీర జవానుకు అంతిమ వీడ్కోలు

- వీర జవాను మురళీ నాయక్ శవపేటిక మోసిన మంత్రి నారా లోకేశ్...
- కళ్లి తండాలో మురళీ నాయక్ అంత్యక్రియలు
- ఘన నివాళి అర్పించిన మంత్రి నారా లోకేశ్





వివరాలు 2లో..

అమరావతి : దేశ రక్షణలో భాగంగా జమ్మూకశ్మీర్ సరిహద్దులో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా వాసి, జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన గోరంట్ల మండలం కళ్లి తండాలో అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్, అమర జవానుడి భౌతికకాయం ఉన్న శవపేటికను స్వయంగా తన భుజాలపై మోసి అందరినీ కదిలించారు. మురళీనాయక్ పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం, ఆయన కుటుంబ



సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, మురళీనాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడిని ప్రస్తావిస్తూ, అటువంటి దుశ్చర్యలవల్ల,అమాయకులుప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో మురళీనాయక్ వీరమరణం పొందారని తెలిపారు. చిన్నప్పటి నుండే సైన్యంలో చేరి

## పదవతరగతి లో
## అత్యధిక ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన





నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : పదవ తరగతిలో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు శ్రీ కోదండ రామాలయం యాదవపాలెం నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం శనివారం రాత్రి జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంపట్నం మండల జడ్పిటిసి సభ్యులు నరాసుబ్బయ్య గారు హాజరైనరు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో 550 మార్కులు సాధించడం గొప్ప విషయం అని విద్యార్థులందరూ కూడా క్రమశిక్షణతో నడుచుకొని ఉన్నత శిఖరాల అవరోధించాలని ఆయన కోరారు. కోదండ రామాలయ పరిధిలోని 550 పైబడి మార్కులు సాధించిన గంగుల దేవి శ్రీ, దొంతిబోయిన రూపేష్, దొంతిబోయిన వెంకట నన్నూరమ్మ, మువ్వా శివ వీరకుమార్ ,కుర్రా తన్మయిశ్రీ, మరక మురారి, కుర్రా తేజ సాయి లను శాలువా, మెమెంటు, మెడల్, ప్రైజ్ మనీ తో సత్కరించటం జరిగినది. అంతేగాక జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తన సొంత నిధులతో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదివి 585 మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చిన దొంతిపోయిన నన్నూరమ్మకు 5000 రూపాయల ప్రైజ్ మనీ మరియు మిగతా ఆరుగురు విద్యార్థులకు వేయ్యి రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి గంగుల సాయి రమేష్ అధ్యక్షత వహించగా, దబ్బకూటి హరిబాబు మాస్టర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ నర్రా నాగేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మరక సుబ్బారావు , బీసీ సంఘం అధ్యక్షుడు గంగరాజు, నీటి సంఘాల అధ్యక్షుడు పోలిరాజు, గ్రామ పెద్దలు నర్రా వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్మీ నర్రా సుబ్బయ్య, గౌరవాధ్యక్షులు నర్రా నాగభూషణం, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దబ్బకూటి వెంకట బొట్లు, రిటైర్డ్ ఉద్యోగి చుక్క నరసింహారావు, పైడి నాగేంద్ర కుర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లు తాగి మేకలు మృతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ పరిధిలోని కొత్త తాండకు చెందిన సోమ్లా నాయక్ తన రెండు మేకపిల్లలు క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లు త్రాగి మృతి చెందినట్లు ఆదివారం తెలిపారు. కొత్త తాండకు చెందిన సోమ్లా నాయక్ మేకలు అమరచింతకు చెందిన కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి పొలంలో మేతకు వెళ్లాయి. ప్రతిరోజు నీ మేకలు నా పొలంలో మేపుతావ్ అంటూ గతంలోనే వెంకటేశ్వర రెడ్డి తన హెచ్చరించాడని సోమ్లా నాయక్ తెలిపారు. ఈ క్రమంలో తన మేకలు ఆదివారం వెంకటేశ్వర్ రెడ్డి పొలంలో మేసేందుకు వెళ్ళగా ఆయన క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లను మేకలకు తాగించాడని అందువల్లే తన మేకలు మృతి చెందాయని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని సోమ్లా నాయక్ దీనంగా ప్రాధేయపడ్డాడు. మూగజీవాలను పొట్టన పెట్టుకున్న కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి నుండి తనకు న్యాయం కావాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే వెంకట్ రెడ్డి వాదన మరోలా ఉంది తను క్రిమిసంహారకమందు నీళ్లు కోసం పెట్టానని తన ఆవు కూడా ఆ నీళ్లు తాగి మృతి చెందింద ని అనుమానం వ్యక్తం చేశాడు. మేకలు చనిపోయినందుకే తన ఆవుకు వేముల నాయక్ ఆ నీళ్లు తాగించడం వల్ల తన ఎద్దు చనిపోయిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

## ఆపరేషన్ సింధూర్ ఆగదు
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



ఆత్మకూరు/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : 26 మంది భారత పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను ఏరి వేసేందుకు ప్రధాని మోడీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆత్మకూరులో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తుందని ఆరోపించారు. పహల్గాం దాడిలో భారత మహిళల సింధూరాన్ని చెరిపేసి మోడీకి చెప్పుకో అన్నారని మోడీ అదే మహిళల చేత 25 నిమిషాల్లో 100 మంది ఉగ్రవాదులను లేపేసారని అది భారత మహిళల శక్తిని అన్నారు. కాల్పుల విరమణ పాటించాలని ట్రంప్ ను పాకిస్తాన్ వేడుకొని ఇరు దేశాల విదేశాంగ మంత్రుల సూచనలతో కాల్పుల విరమణ భారత్ పాటిస్తే రెండు గంటలకే మళ్ళీ పాకిస్తాన్ వక్రబుద్ధి చూపించిందని అన్నారు. భారత్ పై ఉగ్రదాడి జరిగితే అది తమ దేశంపై జరిగే యుద్ధంగా భావిస్తామని ఇది పాకిస్తాన్ గుర్తించుకోవాలని హెచ్చరించారు. అనంతరం ఆయన భారతీయ జనతా పార్టీ ఎదుగుదలపై మాట్లాడారు. గ్రామాలలో పార్టీ బలోపేతం అవుతుందని సంస్థగతంగా బిజెపి పటిష్టంగా మారుతుందన్నారు. కార్యకర్తలు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సామాన్యులకు చేరవేస్తున్నారని దీనివల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయని ఎంపీడీకే అరుణ సహకారంతో పాలమూరు జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈసారి తమకు అధికారమిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రాష్ట్రంలో అప్పులకు మిత్తిలు కట్టలేకపోతున్నామని ముఖ్యమంత్రి చెప్పడం అన్నారు 5 లక్షల కోట్లు ఎవరికి ఇచ్చారో చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. సాక్షాత్ ముఖ్యమంత్రి అప్పు పుట్టడం లేదంటే ఈ రాష్ట్రానికి ఎవరైనా సహాయం చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం బిజెపిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్, విజయ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్
## అనే అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న
### బీజేపీ జిల్లా ఇంచార్జ్ సోమరపు లావణ్య...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే11. వన్ నేషన్ వన్ ఎలక్షన్. ఆదివారం ఎన్టీపీసీ కృష్ణ నగర్ బీజేపీ నాయకులు బుర్ర నరేష్ గౌడ్ నివాసంలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్, అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జ్ సోమరపు లావణ్య మాట్లడుతూ.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరగడం వలన ఖర్చు తగ్గుతుంది, భారత దేశంలో ఆదాయం పెరుగుతుందని అన్నారు. మదర్స్ డే సందర్భంగా మహిళాలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. సప్ప నాగ రాజు, బుర్ర నరేష్ గౌడ్, పొన్నం ప్రశాంత్, గోపాల్, భాగాల స్వామి, చేలకని శ్రీనివాస్, లాగిశేటి రవి, గుడెపు రాజయ్య, బుర్ర లత, మౌనిక, జ్యోతి, దేవి, జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి. జ్యోతి నగర్ ప్రాంతంలో ట్రాక్టర్ల డ్రైవర్లకు కు పెరిగిన వేతనాలు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 11. ఎన్టిపిసి ఐ.ఎఫ్.టీ. యు కార్యాలయంలో ట్రాక్టర్ డ్రైవర్లకు పెరిగిన వేతనాల పై, ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో... విలేకరుల సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ ఉపాధ్యక్షులు చిలుక శంకరులు మాట్లాడుతూ.. ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రాంతంలో ట్రాక్టర్ల పై గత 25 సంవత్సరాలుగా డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుంది. గత వేతన ఒప్పందం కాల పరిమితి ముగిసిన వెంటనే మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యాజమాన్యాలకు తేది:25- మార్చ్ - 2025న. వేతన ఒప్పందం చేసుకోవడం కోసం యాజమాన్యాలకు ఒక లేఖ రాయడం జరిగిందనీ,ఆ తర్వాత 07-ఏప్రిల్ 2025న. డిమాండ్ నోటీస్ పంపించడం జరిగిందనీ,ఆ తర్వాత తేది:16- ఏప్రిల్ - 2025న. సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందనీ, అనంతరం ట్రాక్టర్ యాజమాన్యాలు వెంటనే స్పందించి మూడు దఫాలు గా యూనియన్ ప్రతినిధుల తో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, చివరికి గత వేతన ఒప్పందంపై 2000/- రూపాయలు అదనంగా పెంచుకోవడం జరిగింది. పెరిగిన వేతనాలతో ప్రతి డ్రైవర్ కు నెల కు 26 రోజులకు వేతనం 17,100/- ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం, ఒక జత "షు" ఒక హెల్మెట్, ఒక టవాల్, నెలకు 4 సంతూరు, 4.బట్టల సబ్బులు, ఒక తువ్వాల, సంవత్సరానికి ఒక నెల జీతం బోనస్, 18 లీవులు, 15 రోజుల సర్వీస్ పే ఇవ్వాలని, టెంపర్ వారి జీతం పర్మనెంట్ జీతం కన్నా 50/- తక్కువ ఇవ్వాలి, సంవత్సరానికి పండగ సెలవులు పది రోజులు ఇవ్వాలని, ఏదైనా రాత్రివేళలో పనిచేసినచో ఒకటిన్నర మాస్టర్ కట్టివ్వాలి, ఎలాంటి కారణం లేకుండా డ్రైవరును తొలగించరాదు, తొలగించిన తొలగించినచో ఒక నెల జీతం ఇవ్వాలి, అలాగే డ్రైవర్ కూడా డ్యూటీ మానివేసినచో 15 రోజులు ముందు యాజమానికి తెలియజేయాలి, ఎన్టిపిసి ప్లాంట్ నందు నడిపే డ్రైవర్లకు మెడికల్ టెస్ట్ కు వెళ్లవలెను, మెడికల్ టెస్ట్ పాసుకాని వారికి గేట్ పాస్ జీతం ఇవ్వడం కుదరదు, డ్రైవరు ప్లేస్ లో కొత్త డ్రైవర్ను ఇవ్వాలి, సంఘంలో సభ్యత్వం ఉన్న ట్రాక్టర్ యాజమానికి డ్రైవర్ను ఇవ్వాలి, యూనిఫ్ యజమాని కూడా సంఘంలో సభ్యత్వం ఉన్న డ్రైవర్ను నియమించుకోవాలి, ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలి, డ్రైవర్ సంఘం డ్రైవర్ను ఇవ్వని పక్షంలో యజమాని వేరే డ్రైవర్ను పెట్టుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం ఉండదు, ప్రతినెల 10వ తారీకు లోపు డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలి, డ్యూటీలో ఏదైనా ప్రమాదం జరిగినచో పూర్తి బాధ్యత యాజమానిదే, ఓనర్ వద్ద అడ్వాన్స్ తీసుకో రాదు, ఓనర్ కూడా ఇవ్వరాదు. ఒకవేళ తీసుకున్న ఇచ్చిన డ్రైవర్ సంఘం, ఓనర్ సంఘానికి బాధ్యత లేదు నెల ఆరు నెలల పని చేసిన డ్రైవర్ కు అన్ని హక్కులు వర్తిస్తాయి, ఏ ఒక్క డ్రైవర్ కూడా మద్యం సేవించి ట్రాక్టర్ నడపరాదు, అలాగే ట్రాక్టర్ హై స్పీడ్ నడపరాదు, లోడు ట్రాక్టర్కు కచ్చితంగా కవర్ కప్పుకొని వెళ్ళాలి, డ్రైవర్ ప్రతి సోమవారం రోజున ఆబ్సెంట్ చేయరాదు, ఒకవేళ ఏదైనా ఎమర్జెన్సీ పని ఉన్నచో ముందుగానే ఓనర్ కు తెలియపరచాలి, ఈ ఒప్పందం ట్రాక్టర్ యజమానులు, రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు అనుబంధ ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ మధ్య పరస్పర అవగాహన పై ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం 2025- మే- 01 నుండి 2027- ఏప్రిల్- 30 వరకు అమలులో ఉంటుంది. డ్రైవర్ల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందంలో పాల్గొన్న యజమానుల సంఘం. నాయకులు శ్రీనివాసు, ఆంజనేయులు, శివకుమార్, రాజేశం, రాజేందర్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు ఈ నరేష్ ,చిలుక శంకర్ ,బి కొమరయ్య, ఎడ్ల రవికుమార్, ఏ మురళి, ఎస్ తిరుపతి, బి శ్రీనివాస్, జే స్వామి, సురేష్, బి రమేష్, కోమలరాం ,సంజీవ్. తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 11 : ( జనం రిపోర్టర్ ) : ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీల కి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్,కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం డా. బి ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రాకి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరి బాబు , నేమూరీ మహేష్ గౌడ్ ,ఎంకిర్యాల నర్సింహా, ఆనంద్ రాజు గౌడ్, పర్షు రామ్ , సాయి బాబా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ పోటీలు....
## పోటీలో పాల్గొన్న జిడికె 2వ. ఇంక్లైన్, 11వ.ఇంక్లైన్ -ఏ టీం లు...
### క్రికెట్ టీం లకు టీ షర్ట్లు పంపిణీ చేసి, ప్రారంభించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 11. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ. ఇంక్లైన్, 11వ. ఇంక్లైన్ లో పని చేస్తున్న యువ ఉద్యోగులు ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జీ సిర్ర మల్లికార్జున్ ఆధ్వర్యంలో.. క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ప్రారంభించారు. పోటీలకు ముందు ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులకు జిడికె 11వ. ఇంక్లైన్ ఏఐటియుసి గని ఇంచార్జీ సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ ల ఆర్థిక సహాకారంతో వారికి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులను ఎల్లా గౌడ్ అభినందిస్తూ భవిష్యత్తులో సింగరేణి ద్వారా మరిన్ని క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యువ కార్మికులు సెలవు రోజుల్లో విశ్రాంతి తీసుకోకుండా, క్రికెట్ పోటీల్లో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. వేసవి ఎండల ను లెక్క చేయకుండా కార్మికులు స్వయంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా




ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, సింగరేణి ఆర్జీ వన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, ఏఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, జాన్ కెన్నెడీ, ఏ.వి.ఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి లారీ ఢీకొని వ్యక్తి కి తీవ్ర గాయాలు..



పొన్నూరు మే 11. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం లోని కసుకర్రు రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద ఆదివారం మట్టి టిప్పర్ ఢీకొని పొన్నూరు పట్టణానికి చెందిన కొప్పాక సత్యనారాయణ కి తీవ్ర గాయాలయ్యాయి. లారీ టిప్పర్ అతివేగమే ద్విచక్ర వాహన దారుడి నీ ఢీ కొట్టిందని స్థానికులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా పొన్నూరు ప్రాంతానికి మట్టి తరలిస్తున్న లారీలను అదుపు చేయకపోవడం ఈ ప్రమాదానికి గల కారణమని స్థానికులు తెలిపారు. క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించారు. పొన్నూరు అర్బన్ సీఐ వీర నాయక్ ఘటన స్థలాన్ని పరిశీలించి లారీని స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణం పై విచారిస్తున్నారు.

## ఈనెల 13 నుంచి పాలిసెట్ పరీక్షలు!




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 11 : ( జనం రిపోర్టర్ ) : పాలిటెక్నిక్ ఎంట్రన్స్-2025 పాలీసెట్ పరీక్షలను రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలోని 3 సంవత్సరాల ఇంజనీ రింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా.. వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై ఈనెల మే 13వ తేదీ మంగళవారం రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 వరకు రాష్ట్ర వ్యాప్తం గా నిర్వహించుటకై నిబంధ నల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. పాలీసెట్-2025 కు రాష్ట్ర వ్యాప్తంగా 1,06,716 మంది అభ్యర్థులు 276 పరీక్ష కేంద్రాలలో హాజర వుతున్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి ఒక గంట ముందుగానే అనుమతిస్తారు. కాబట్టి విద్యార్థులు ఉ.10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. విద్యార్థులు తమ వెంట బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు పరీక్ష ప్రారంభం అయిన ఉ 11.00 గం.తరువాత ఒక్క నిమిషం ఆలస్యం అయిన అభ్యర్థిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించబ దరు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో, ప్రూఫ్ (ఆధార్ కార్డు) తెచ్చుకోవలెను. అలాగే పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవు. ఇక ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయం, ఉద్యానవన, వేటరినరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది.

## శంకర్‌పల్లి మండల
## కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్‌పల్లి మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశము మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య కురుమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుము సంఘం అధక్షులు కిష్టగోని సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నరసింహులు సమక్షంలో ఈ క్రింద తెలిపిన కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోకిల గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య, జన్వాడకు చెందిన మోత్కుపల్లి అశోక్, పిల్లిగుండ్లకు చెందిన ధరణి రాజు, మాసానిగూడకు చెందిన గంగ్యాడ శ్రీశైలం, సింగాపురంకు చెందిన జానంపేట మల్లేశంలను ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కొండకల్ గ్రామానికి చెందిన మోత్కుపల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శులుగా శేరిగూడ గ్రామానికి చెందిన చీర శ్రీనివాస్, గాజులగూడెం గ్రామానికి చెందిన నర్సింలు, కొండకల్ గ్రామానికి చెందిన గణేష్, గోపులారం గ్రామానికి చెందిన చీర సాయి, కోశాధికారిగా పర్వేద గ్రామానికి చెందిన వెంకటేష్, కార్యదర్శులుగా సంకేపల్లి గ్రామానికి చెందిన శేఖర్, టంగటూరు గ్రామానికి చెందిన వెంకటేశం, దోబీపెట్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్, సలహాదారులుగా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్సింలు, వెంకటేష్, జంగయ్య, చెన్నయ్య, బాలరాజ్, నర్సింలు, ఈశ్వరయ్య, శ్రీశైలం రాజమౌళి అయిలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మండల కమిటీలో చోటు కల్పించినందుకు నూతనంగా ఎన్నికైన వారు రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా ఉపాధ్యక్షులుకి, మండలంలో ఉన్న కురుమ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చైతన్యపురిలో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : చైతన్యపురి డివిజన్, ఫణిగిరి కాలనీ పరిధిలో శ్రీశ్రీశ్రీ కోసగుండ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివప్రకాష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివప్రకాష్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అధ్యక్షులు కృష్ణారెడ్డి.. శివ ప్రకాష్ ను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. శివ ప్రకాష్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి దయతో కాలనీవాసులు సుఖ సంతోషాలతో, ఆనందంగా చల్లగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, తోట శ్రీనివాస్ యాదవ్, సాయినాథ్ రాజ్, గణేష్, తరుణ్, పవన్, గని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనం ఏం సాధించుకున్నాట్లు? యుద్ధం విరమణ పై ఎన్నో ప్రశ్నలు!



జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 11: భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఆ రెండు దేశాలతో మేం సుదీర్ఘ చర్చలు జరిపాం. కాల్పులు విరమించేందుకు ఇరు దేశాలు అంగీకరించా యి' అని అమెరికా అధ్య క్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో అందరూ ఒక్కసా రిగా కండ్లు నులుముకొని చూశారు. ఇది కల.. నిజమా? అని ఆశ్చర్యపోయారు. భారత సైన్యం అప్రతిహత విజయాలు సాధిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించడం ఏమిటని విస్తుపోయారు. అనేక చానళ్లు మార్చారు. కానీ ఏ చానల్ మార్చి చూసినా ఇదే వార్త! ఒకే బ్రేకింగ్! బీజేపీకి పెద్ద మద్దతుదారుగా ఉన్న ఓ జాతీయ చానల్ యాంకర్ అయితే.. అదెట్లా సాధ్య మని హూంకరించారు. కాల్పుల విరమణ ప్రకటిం చడానికి ట్రంప్ ఎవరంటూ తనదైన శైలిలో గొంతు చించుకొని అరిచారు.ఇదంతా అబద్ధమైతే బాగుండు' అని వాళ్లలో చాలా మంది తప్పక అనుకొని ఉంటారు. ఇక సోషల్ మీడియాలో బీజేపీ మద్దతుదారుల పరిస్థితి చెప్పడం వీలుకాదు. కొందరైతే.. పాకిస్థాన్ ప్రధాని వచ్చి మోదీ కాళ్లపై పడి ప్రాధేయపడుతున్నట్టు ఏఐతో ఫొటోలు సృష్టించి, పాక్ లొంగిపోయిందని ప్రచారం చేసేందుకు ప్రయత్నించారు. కానీ అవి ఫలించవని కొద్ది నిమిషాల్లోనే వారికి అర్థమైంది. ఎందుకంటే.. అసలు కాల్పుల విరమణ ఒప్పందం ఎందుకు జరిగింది? ఆ నిర్ణయం ఎలా తీసుకున్నారు? అనే విషయం ఎవరికీ అంతుబట్టని మిస్టరీగా మారింది. అసలు ఎందుకు మొదలు పెట్టినట్టు? ఏం సాధించిన ట్టు? ఎందుకు ఆపినట్టు? ఇది దేశం పరువుకు భంగకరం కాదా?' అని అనేకమంది అనలిస్టులు సోషల్ మీడియాలో నిలదీయడం మొదలు పెట్టారు. మరికొంతమంది లాల్ బహదూర్ శాస్త్రి నేతృత్వం లో భారత సైనికులు 1965లో లాహోర్ వరకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ 1971లో 13 రోజుల్లోనే పాక్‌తో యుద్ధాన్ని ముగించి బంగ్లాదేశ్‌ను వేరుచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ పోస్టులు పెట్టడం మొదలు పెట్టారు. ఆనాడు ఇందిరాగాంధీ చేసిన ప్రసంగాన్ని ట్వీట్ చేయడం మొదలుపెట్టారు. మరికొంత మంది తూటా పేల్చకుండా, కేవలం సరిహద్దుల్లో సైన్యాన్ని నెలల తరబడి మోహరిం చడం ద్వారానే పాకిస్థాన్‌ను లొంగదీసుకున్న వాజపే యిని గుర్తు చేసుకున్నారు. యుద్ధం ఎవరు మొదలు పెట్టమన్నారు ఎవరు ఆపమన్నారు. ఇదే అంతు చిక్కని ప్రశ్న

# అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



పెగడపల్లి, ( జనం రిపోర్టర్ ) : పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామం లో అంబేద్కర్ సంఘ కమిటీ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా రామడుగు నారాయణ, అధ్యక్షుడిగా తుడుముల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాంపల్లి,ఆరెల్లి ప్రోచయ్య,డప్పు పోచయ్య, ఆనంపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి ఎలగందుల విష్ణు,సంయుక్త కార్యదర్శి మ్యాక్ష ప్రవీణ్,మల్యాల రాజ్ కుమార్,కొల్లూరు శేఖర్,ఎలగందుల హరీష్,కోశాధికారి కొల్లూరి రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద వేణుగోపాల్,కల్చరల్ సెక్రటరీ చిర శ్రీనివాస్,మీడియా కన్వీనర్ దీకొండ రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమం లో అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలని ముందుకు తీసుకెళ్లడానికి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు వింజమ్ వినయ్ గారి జయంతి సందర్భంగా పుణ్య కార్యం హెూప్ ఫౌండేషన్ దివ్యాంగ్ రక్షత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



మే 11 పొదిలి ( జనం రిపోర్టర్ ) : ప్రకాశం జిల్లా ఒంగోలు మండలానికి చెందిన సూరారెడ్డి పాలెం గ్రామ వాస్తవ్యులు, కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ వింజమ్ వినయ్ గారు జయంతి సందర్భంగా వారి స్మృతిని పురస్కరించుకుని ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమం జరిగింది. వారి సోదరుడు, హెూప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ వింజమ్ రామకృష్ణ గారు మరియు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి, "నలుగురికి అన్నం అందాలనే" ఉన్నతమైన సంకల్పంతో ఓ పుణ్యకార్యాన్ని ప్రారంభించారు.ఈ శుభ సందర్భంగా, హెూప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమం లో భాగంగా, పొదిలి పరిసర ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు, నిత్యం ఆకలితో బాధపడుతున్న వారికి, నిరాశ్రయులకు స్వచ్ఛమైన మరియు స్వాదిష్టమైన అన్నాన్ని అందించారు.మరియు అంతేకాకుండా, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితికి చెందిన వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు కూడా ప్రేమతో పంచిపెట్టారు. వృద్ధులు ఆహ్లాదంగా, ఆప్యాయంగా భోజనం స్వీకరించి, ఈ కార్యక్రమాన్ని అందరికీ ఆదర్శంగా నిలిచేలా అంచనావేశారు.ఈ కార్యక్రమం ద్వారా మనం గ్రహించవలసిన ముఖ్యమైన విషయం ఒకరి జ్ఞాపకార్థంగా చేపట్టిన సేవా కార్యక్రమం ఎంతో మందికి అన్నం ఇవ్వగలగడం మాత్రమే కాదు, ఆదర్శంగా నిలుస్తోంది. ఇది కేవలం అన్నదానం మాత్రమే కాదు, అది ప్రేమను, కరుణను, మానవత్వాన్ని పంచే పునీత కార్యం.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హెూప్ ఫౌండేషన్, దివ్యాంగ్ రక్షత్ ఫౌండేషన్ సభ్యులకు, శ్రీ వింజమ్ రామకృష్ణ గారి కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు.ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటూ...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామడుగు, ( జనం రిపోర్టర్ ) : రామడుగు జెడ్పి ఎహ్ ఎస్ లో 1995 -96 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 29 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని,ఆనాటి గురువులైన ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, వోకేషనల్ టీచర్స్ మధుసూదన్ రెడ్డి, రాజబ్రహ్మం లను ఈ సందర్భంగా సత్కరించుకొని వారి ఆశీర్వాదాలను తీసుకోవడం జరిగింది.గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందదాయకంగా కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అలనాటి మిత్రులు బొమ్మరవేని తిరుపతి, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్,ముని, కృష్ణ, ఆరిఫ్, శ్వేత, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.**

# ఆదమరిస్తే ప్రాణాలు హరి..



పొన్నూరు మే 11. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రు గ్రామంలో అనధికార రియల్ ఎస్టేట్ వెంచర్ కు గత నెల రోజుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఎడతెరిపి లేకుండా టిప్పర్ లారీలు మట్టి తరలిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్ని అనుమతులతో మట్టిని తరలించాల్సిన టిప్పర్ లారీలు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ప్రతిపాడు నియోజకవర్గం బి.కె పాలెం, గరికపాడు , అప్పాపురం, చినకాకుమాను గ్రామాల నుండి పొన్నూరు మండలంలోని రియల్ వెంచర్ కు తరలిస్తున్న మట్టి లారీలు అతివేగాన్ని పుంజుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా అతివేగంతో మట్టి తరలిస్తున్న పోలీసు, రెవెన్యూ శాఖలు కన్నెత్తి కూడా చూడకపోవటం గమనార్హం.లారీ డ్రైవర్లకు ట్రిప్పు కు వెయ్యి రూపాయలు ఇవ్వటంతో డ్రైవర్లు వేగానికి హద్దులు లేకుండా పోయాయి. ఆదివారం పాత పొన్నూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద లారీ అతివేగంగా దూసుకుపోవటంతో పాత పొన్నూరు కు చెందిన కొప్పాక సత్యనారాయణ వాహనంపై వస్తుండగా ఎదురుగా ఢీకొట్టడంతో వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని వైద్యశాలకు తరలించారు. స్థానికులు లారీ డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివేగంగా రావటంతో ఈ ప్రమాదం జరిగిందని ఆందోళన చేపట్టారు.సమాచారం అందుకున్న అర్బన్ సీఐ వీరనాయక్ ఘటనా స్థలానికి వచ్చి లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు టిప్పర్ లారీలు పదుల సంఖ్యలో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి తరలించటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు అనధికారికంగా మట్టి నీ తరలిస్తున్న టిప్పర్ లారీలను అదుపులోకి తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## మానవత్వానికి ముద్దుగులిచే భోజన కార్యక్రమం అమ్మ దీవెన ఫౌండేషన్ - హెూప్స్ ఫౌండేషన్ సంయుక్తం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : సేవ చేయడమే దేవుడికి సమర్పించిన పూజ అనే భావనతో "అమ్మ దీవెన ఫౌండేషన్" ఎప్పటికప్పుడు భోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మంది వృద్ధులకు, దివ్యాంగులకు, ఆకలితో ఉన్నవారికి సహాయంగా నిలుస్తోంది. ఈ సేవా ప్రయాణంలో మరో బలమైన తోడు హెూప్స్ ఫౌండేషన్.ఈరోజు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా, అమ్మ దీవెన ఫౌండేషన్ మరియు హెూప్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి పరిసర ప్రాంతాలలోని అవసరమైనవారికి మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు స్నేహపూర్వకంగా, ఆదరణగా భోజనాన్ని అందించడం జరిగింది.ఈ పుణ్య కార్యంలో హెూప్స్ ఫౌండేషన్ చూపిన సహకారం ప్రశంసనీయం. నిస్వార్థంగా తమ సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరి మనసుల్లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. వారి సహాయంతో ఎంతో మంది ఆకలితో ఉన్నవారికి ఆహారం అందడం మాత్రమే కాకుండా, ఆత్మీయతను కూడా పంచారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరుగాలని, రెండు ఫౌండేషన్ల మధ్య ఉన్న ఈ మానవతా బంధం నిలిచిపోవాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## కూటమి ప్రభుత్వం ఆరు నెలల బకాయిలు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ ఆఫీసర్స్



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఏడు నెలల బకాయిల విడుదల పట్ల హర్షం ఏపీ ఎంసీఏ జిల్లాఅధ్యక్షురాలు ప్రవళికగుంటూరు వైద్యం : ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పెండింగ్ లో ఉన్న ఏడు నెలల బకాయిల్లో ఆరు నెలల బకాయిలు విడుదల చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ ఎంసీఏ జిల్లా అధ్యక్షురాలు టి. ప్రవళిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, అధికారులకు సిహెచ్ఓ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వేతన సవరణ, ప్రావిడెంట్ ఫండ్ తదితర అంశాలపై అసోసియేషన్ నాయకులతో త్వరితగతిన చర్చలు జరిపి పరిష్కారం కోసం స్పష్టమైన హామీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ దీక్షత, జిల్లా నాయకులు జ్యోత్స్న, పావని, అనిత రెడ్డి, అబ్దు స్, జహీర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కి స్కెచ్ వేశారు...!!!

## ప్రభుత్వ ఉద్యోగి అధికారాన్ని అడ్డుపెట్టి మరి అక్రమ నిర్మాణాం

### కళ్ళు మూసుకున్న జీవీఎంసీ రెవిన్యూ విభాగం అధికారులు..!!



( జనం రిపోర్టర్ ) : గతం లో ఇది ప్రభుత్వా భూమి అప్పట్లో ఏపీ ఎస్ సి బి కాలనీ అని చెప్పి ఫ్లాట్లు అమ్మిన అమ్మారు కొందరు కొనుక్కున్న యజమానులు ఫ్లాట్లో ఇల్లు కట్టుకొని కాపురాలు కూడా మొదలు పెట్టేశారు ఏపీ ఎస్ సి బి కాలనీకి సంబంధించి పార్క్ ఏర్పాటు చేసుకున్నారు ఆ పార్క్ పక్కన ఉన్న స్థలం ఫ్యూచర్ రోడ్డు కొరకు వదిలేశారు ఇక్కడే అసలు టెస్ట్ మొదలైంది ఖాళీగా ఉన్నది కదా అని చెప్పేసి ఆ యొక్క సైట్లో కొన్నాను ఎవరెవరో వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారు తదుపరి గొప్పలపట్నం చెందిన ప్రముఖ భూకబ్జాదారుడు బోర్డు పార్టీ మరి కట్టాడు నేనేమీ తగ్గలేదు అన్నట్టుగా ఓ జీవీఎంసీ నిరుద్యోగి అందులో సుమారు 250 గజాలు కబ్జా చేశారు ఈ కబ్జా చేయడం 2010 సంవత్సరంలోనే మొదలైంది ప్రభుత్వ ఉద్యోగి సాయిబాబా మందిరం అని చెప్పి 30 గజాల్లో చిన్న పాక వేశారు తదుపరి 2017 లోని చిన్న 60 గజాల్లో స్లాబీలు నిర్మించారు 2017లో ఎటువంటి వివెల్టి చెల్లించకుండా అక్కడ నివాసయోగ్యానికి అవసరమైన 60 గజాల స్థలం ఇల్లు నిర్మాణం చేశారు మిగిలిన 70 గజాలు ఖాళీ స్థలానికి ఎటువంటి వివెల్టి చెల్లించలేదు ప్రస్తుతం ఆ చిరుద్యోగి జీవీఎంసీ జోన్ పై లో ఉద్యోగం చేస్తూ ఆ యొక్క స్థలాన్ని లో నిర్మాణం చేస్తున్నాడు ఆ నిర్మాణానికి ఎటువంటి రియాల్టీ చెల్లించకుండా సర్వేనెంబర్ మార్చి గ్రూప్ పోస్ట్ ప్లాన్ ఇచ్చారు ఇలా ప్రభుత్వ అధికారులు అక్రమాలు చేసుకుంటూ పోతే ప్రభుత్వానికి ఆదాయం కదా ఆదాయం రాదు అని స్థానికులు వాపోతున్నారు.... ఇప్పుడు ఇది ప్రైవేట్ స్థలమా... లేక ప్రైవేటు స్థలమా అనేది అధికారులు లిక్కి తేల్చాలి...???ఆ స్థలం ఎవ్వరిది అనేది లోతుగా దర్యాప్తి చెయ్యాలి అంటున్న స్థానికులు....!!అగ్గిపుల్ల.. సబ్బు బిళ్ళ కాదేది కవితకు అనర్హం అన్నారు ఆ ఆనాటి శ్రీ... శ్రీ...!!కానీ ఇప్పుడు ప్రభుత్వ భూమా..ప్రైవేట్ భూమా నాకు కావాలి అంటున్నాడు జీవీఎంసీ ఓ ఉద్యోగి...!!!%+ఎవీజ% జోన్ 8 లో పనిచేస్తున్న ఓ చిరుద్యోగి భూకబ్జా లీలలు...!!!ప్రభుత్వ భూమి కబ్జా చేసి తనకు ఉన్నా అధికారుల పరిచయం తో సాయి బాబ గుడి పేరుపై చిన్నా నిర్మాణం చేసి. అయొక్క నిర్మాణం కు ఇ%శీ%టీ పన్ను సెట్ చేసి. దానితో పాటు ఎలక్ట్రికల్ బిల్ వేయించి. సుమారుగా 5 సంవత్సరాల అక్కడ ఇల్లు ఉన్నది అని.. ఇల్లో మ%శీ%దిరమో తెలిసి తెలియనట్లు అధికారులు కూడా చిరుద్యోగి ఇచ్చే పెద్దమొత్తంలో పైకం తీసుకొని కొమ్ము కాసి. ఆ ఉద్యోగి జీవీఎంసీ జోన్ 5 ట్రాఫర్ అయి ఆ చిన్ని సాయిబాబా మందిరాని ఇప్పుడు ప్లాన్ అప్రూవల్ కూడా ఇచ్చేశారు నెంబర్1086/0904/oo/2023 ఇ బహుళ అంతస్తులుగా మార్చేసి యూనిట్ డివియేషన్ తో పాటు సెట్ బ్యాక్ డివియేషన్ చేస్తూ అక్రమ నిర్మాణాం కొనసాగిస్తున్నారు. ఇక్కడ అక్రమంగా నిర్మాణం జరుగుతున్న జీవీఎంసీ మరియు రెవెన్యూ అధికారులు వేడుక చూస్తున్నారు..!!ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే సర్వే నంబర్ మార్చేసి తప్పుడు పత్రలు సృష్టించరాని జగమెరిగిన సత్యం..!!!

## శ్రీశైలం ప్రధాన అర్చకులు సంతోష్ కి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ ఛైర్మన్ ఆహ్వానం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని ఆదివారం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ప్రధాన అర్చకులు సంతోష్ ని అంతర్జాతీయ ప్రచార కమిటీ ఛైర్మన్ దయాకర్ రాజు స్వామి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మరకత శివాలయం చరిత్రను సంతోష్ కి వివరించి, ఆలయ చరిత్ర పుస్తకాలను ఆయనకు అందజేశారు. దయాకర్ రాజు మాట్లాడుతూ సమయం చూసుకొని శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి తప్పకుండా వస్తానని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని అర్చకులు సంతోష్ తనకు తెలిపినట్టు పేర్కొన్నారు.

# అమృత్ 2.0 డిపిఆర్ పై స్టేక్ హెూల్డర్స్ మీటింగ్



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : నగరపాలక సంస్థ గుంటూరుఈ నెల 12వ తేది సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ 2.0లో భాగంగా సమగ్ర త్రాగునీటి పథకం అమలుకు రూపొందించిన డిపిఆర్ పై సలహాలు, సూచనలు కోసం నగరంలోని స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులకు సమావేశం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ప్రాంతాల ప్రజలకు సమగ్రంగా త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 అమలు కోసం సిద్ధం చేసిన డిపిఆర్ పై చర్చించేందుకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో నగర మేయర్, ఎంఎల్ఏలు, కార్పొరేటర్లు, సీనియర్ సిటిజన్స్, స్టేక్ హెూల్డర్స్ పాల్గొంటారని తెలిపారు.

## : రైతన్నలు అధైర్యపడవద్దు.. అండగా ఉంటా... తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి... రంగు మారినా, తడిసిన ధాన్యాన్ని కొంటాం... పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 11. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి, రైతులకు భరోసా ఇచ్చిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్ళు చల్లితే ధాన్యం రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని, రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని, తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ ఛైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఛైర్మన్ జడల సురేందర్, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, అమ్రేశ్, పాగాల శ్రీకాంత్, మసూద్, నదీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కమీషనర్ కు చెప్పుకుంటారా చెప్పుకోండి. ఎవరికి చెప్పినా మాకేం కాదు మెప్మా లో ఆర్పీల తీరు ఇది



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు సంబందించిన రాజీవ్ యువవికాసం లోన్ ల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు జిరాక్స్ పత్రాలను సమర్పించుటకు శనివారం చివరి రోజు అని తెలిపి, అట్టి పత్రాలను భీమారం లోని మెప్మా కార్యాలయంలో అందజేయాలని పలువురు మెప్మా(రిసోర్స్ పర్సన్స్) ఆర్పీలు లబ్ధిదారులకు ఫోన్ ల ద్వారా సమాచారం ఇచ్చారు.దీంతో సమాచారం అందుకున్న లబ్ధిదారులు శనివారం సాయంత్రం భీమారం కార్యాలయానికి చేరుకోగా మెప్మా కార్యాలయం మూసివేసి ఉంది.దీంతో లబ్ధిదారులు సంబందిత మెప్మా ఆర్పీలకు ఫోన్ చేసి అడిగితే వారు తమ కార్యాలయం ఎదురుగా ఉన్న పాలు అమ్మే షాపులో దరఖాస్తులు ఇవ్వండని కొంతమంది ఆర్పీలు తెలియజేశారు.దీంతో లబ్ధిదారులు కొంతమంది ఆ షాప్ లో ఎలా ఇస్తామని అడుగగా, ఆర్పీలు ఈరోజు సెలవని, సెలవు రోజు ఎలా పనిచేస్తాం. కేవలం రూ.6వేల జీతాలకు మేము పనిచేస్తున్నామని, మా గురించి ఎవరు పట్టించుకుంటారని లబ్ధిదారులకే ఎదురు ప్రశ్న వేస్తున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండి.మాకేం కాదు. అంటూ లబ్ధిదారులను దబాయిస్తున్నారు.మరి కొంతమంది అధికారులకు ఫోన్ చేయగా వస్తున్నాం ఆగండి అని తెలియజేయగా లబ్ధిదారుల నుండి సాయంత్రం 4:20 నిమిషాలకు అధికారులు వచ్చి అప్లికేషన్లు తీసుకున్నారు.దీనిపై పై అధికారులు స్పందించి,రాజీవ్ యువవికాసం లబ్ధిదారులతో అమర్యాదగా మాట్లాడి, తాము చేసే ఉద్యోగం పట్ల గౌరవం లేని ప్రభుత్వ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదాలబారిన పడకుండా మార్గదర్శనం చేసిన వి.టి.సి.ఇంస్ట్రాక్టర్ నాగేల్లి సాంబయ్య ను స్థానిక తిలక్ నగర్ లోని నిరీక్షణ మీడియా కార్యాలయంలో సహచరుల ఆత్మీయం సత్కారం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 11. తాము సింగరేణి లో విధులు నిర్వహించినకాలంలో తమకు విదినిర్వహణలో అలసత్వం లేకుండా, ప్రమాదాలబారిన పడకుండా మార్గదర్శనం చేసిన వి.టి.సి. ఇంస్ట్రాక్టర్ నాగెల్లి సాంబయ్య ను స్థానిక తిలక్ నగర్ లోని నిరీక్షణ మీడియా కార్యాలయంలో సహచరులు ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము సింగరేణి గనులలో పనిచేసిన కాలంలో తమకు సూపర్ వైజర్ గా ఉన్న సాంబయ్య తాము ప్రమాదాలకు గురికాకుండా ఎన్నో సూచనలు ఇస్తూ ఉండేవారని,వారి సహచర్యంలో తాము ఎంతో నేర్చుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సాంబయ్య మాట్లాడుతూ.. ఆత్మీయులనుండి కృతజ్ఞత సత్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్,కళాకారుడు, మేజిషియన్ మేజిక్ హరి,ఉమ్మడి తెలుగురాష్ట్రాల మేజిషియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, జాన్ ఈవెన్ లు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. రేషన్ కార్డులపై కీలక అప్డేట్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం పట్టుదలతో అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా వేగంగా ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశాల్లో ఒకటి కొత్త రేషన్ కార్డుల జారీ. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు వెల్లడించాయి. అప్పట్లో దాఖలైన దాదాపు 3.36 లక్షల అప్లికేషన్లు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక మే 15 నుండి కొత్త రేషన్ కార్డుల కోసం 'మనమిత్ర' అనే వాట్సాప్ సేవ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయం కొద్ది రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రజలకు మరింత సులభతరంగా సేవలు అందించాలన్న దృష్టితో, ఈ డిజిటల్ విధానం ద్వారా అప్లికేషన్ ప్రక్రియను తీసుకురావడం జరిగింది. జూన్ నెలలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ లబ్ధి సులభంగా చేరే అవకాశం ఉంటుంది.

## "రష్యా యుద్ధాన్ని ముగించాలనుకుంటే.."

### కాల్పుల విరమణపై జెలెన్ స్కీ..



**న్యూఢిల్లీ,:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధం ముగింపుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా ప్రకటించిన నేపథ్యంలో, చర్చలకు తాము కూడా సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ కూడా ప్రకటించింది. రష్యా యుద్ధ ముగింపు చర్చల్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వాగతించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రష్యా యుద్ధం ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించిందని, కానీ రష్యా వైపు నుంచి మే 12 నుంచి కాల్పుల విరమణ పాటించడమే మొదటి అడుగు అని ఆయన అన్నారు. "రష్యన్లు చివరకు యుద్ధాన్ని ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించారనేది సానుకూల సంకేతం మరియు ఏదైనా యుద్ధాన్ని నిజంగా ముగించడంలో మొదటి అడుగు కాల్పుల విరమణ," అని జెలెన్ స్కీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఒక్క రోజు కూడా హత్యల్ని కొనసాగించడంలో అర్థం లేదని, రేపు మే 12 నుంచి రష్యా పూర్తి, శాశ్వత, నమ్మదగిన కాల్పుల విరమణను నిర్ధారించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే ని


## నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం



**హైదరాబాద్, :** బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధాని సమక్షంలోనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పొలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జార?ండ్‌లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేశారని ఆరోపించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి

## రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..



**హైదరాబాద్, :** తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదించిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యాగా చూనించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

# పాకిస్థాన్ స్వయంకృతాపరాధం



పాకిస్థాన్ స్వయంకృతాపరాధాలే ఈనాడు అనేక విధాలుగా వెంటాడుతున్నాయి. ఉగ్రవాదం విషసర్పాలకు నిధుల పాలు పోసి పెంచడమేకాక, తమ నీడలో ఆశ్రయం కల్పించడం ప్రపంచ వేదిక మీదనే కాదు, తమకు మద్దతు ఇచ్చే దేశాల దృష్టిలోనూ పలుచనైపోతోంది. ఆపరేషన్ సిందూర్ పేరున భారత్ పాకిస్థాన్ పరిధిలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. వీటిలో పాకిస్థాన్ కోట్లీ మిలిటరీ క్యాంపస్‌కు కేవలం రెండు కిమీ దూరంలోనే మర్కాజ్ అబ్బాస్ ఉగ్రస్థావరం ఉందంటే ఏమనుకోవాలి? పాకిస్థాన్ రక్షణ మంత్రి కూడా ఉగ్రవాదులకు తమ ప్రోత్సాహం ఉండడం పొరపాటే అని ఒప్పుకున్నారు కూడా. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికులు హాజరు కావడం అనేక దేశాలు తప్పు పడుతున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ విస్మరించి పాకిస్థాన్ తన సార్వభౌమత్వానికి భారత్ తీవ్ర విఘాతం కలిగించిందని ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది. అణ్వాయుధాలను ఇప్పుడు ప్రయోగిస్తామని బెదిరిస్తోంది. అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ వివరాల ప్రకారం పాకిస్థాన్ తన అణ్వాయుధాలను తన దేశంలో అనేక చోట్ల గుట్టుగా పెట్టి ఉంచింది. భారత్‌కు 180 వరకు అణ్వాయుధాలు ఉండగా, పాకిస్థాన్‌కు 170 వరకు సరిసమానంగా అణ్వాయుధాలు ఉన్నాయని ఫెడరేషన్ పరిశీలనలో తేలింది. ఇంత భారీగా అణ్వాయుధాలను ఎలా సేకరించిందో అంతుపట్టడం లేదని అమెరికా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ దగ్గర భూ ఆధారిత వ్యూహాత్మక, యుద్ధభూమి శ్రేణి బాలిస్టిక్ క్షిపణి హెచ్ఎటిఎఫ్ ఉంది. ఇవి గరిష్ఠంగా వంద కిలోమీటర్ల లోపు లక్షాలను ఛేదిస్తాయి. సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ఎప్పుడైతే భారత్ ప్రకటించిందో అప్పటినుంచి అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పాక్ హెచ్చరించడం మొదలు పెట్టింది. సింధుజలాలు అందకుంటే తమ దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి, ప్రజల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాకిస్థాన్ భయపడుతోంది. అందుకనే అణ్వాయుధాల బూచిని చూపించి భారత్‌ను భయపెడుతోంది. భద్రతా మండలి సమావేశంలో ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, యుద్ధం వరకు పరిస్థితి తీసుకురావద్దని సూచనలు వచ్చినా పాక్ పెడచెవిని పెడుతోంది. రెండేళ్ల క్రితం సౌదీ అరేబియా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అల్ అరేబియా వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉభయ దేశాలకు యుద్ధం ప్రత్యామ్నాయం కాబోదని, అణుయుద్ధమే వస్తే ఎవరూ బతకరని అన్నారు. తాము అణ్వస్త్ర దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసమే తప్ప ఎవరిమీదనో ప్రయోగించడానికి కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అణ్వాయుధ ప్రయోగం గురించి ఎందుకు మళ్లీ ప్రస్తావిస్తున్నారో, ఎవరి అండచూసుకుని బెదిరిస్తున్నారో తెలియడం లేదు. అణ్వాయుధ ప్రయోగం ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. గత కొన్నేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్ కూరుకుపోతోంది. 2023 జూన్‌లో వరదల వల్ల పాకిస్థాన్ 30 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది. చైనాతో సంబంధాలు పాకిస్థాన్‌ను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ ఇస్లామాబాద్ శక్తికి మించిపోయింది. దీనివల్లనే పాకిస్థాన్ 64 బిలియన్ డాలర్ల వరకు చైనాకు రుణపడవలసి వచ్చింది. సౌదీ అరేబియాతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ పాక్‌కు గట్టెక్కేదారి కనిపించడం లేదు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి గట్టిగానే ప్రయత్నించారు. అంతకు ముందు 1999 ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాకిస్థాన్‌తో మైత్రికి ఎంతో కృషి చేశారు. లాహోర్‌కు బస్సు యాత్ర నిర్వహించారు.ఆ తర్వాతే కార్గిల్ యుద్ధం జరిగి భారత్ గెలిచింది. ఆ తర్వాత ఢిల్లీ ఖాట్మండ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు. అప్పటి విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఉగ్రవాదుల డిమాండ్‌కు తలవంచి కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజర్‌ను విడుదల చేశారు.అప్పటి నుంచి పాకిస్థాన్ ప్రోత్సాహం వల్లనే ఉగ్రవాదుల మారణకాండ సాగుతోందనడానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. అయితే నేరుగా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించేటంత శత్రుత్వస్థాయి ఇప్పటికింకా లేదని అణువిజ్ఞాన నిపుణులు చెబుతున్నారు. భారతదేశ కోల్డ్ స్టార్ డాక్ట్రిన్ (చల్లని ప్రారంభ సిద్ధాంతం) ప్రకారం పదాతిదళాలతో శత్రుసేనలను ఎదుర్కొంటాయి తప్ప ఎలాంటి అణ్వాయుధాలకు అవకాశం ఇవ్వరని నిపుణులు చెబుతున్నారు. అయితే ముమ్మందు రెండు దేశాలు ప్రతీకారాలు పెంచుకోవడం, ఉద్రిక్తతలు కొనసాగించడం నిత్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. రెండు వైపులా తమ లక్షాలను సాధించుకోవడానికి భౌగోళికంగా సైన్యాలు పోరాటం సాగిస్తుంటాయి. అందువల్ల అణ్వాయుధ ప్రయోగం వైపు రెండు దేశాలు మొగ్గు చూపితే ప్రపంచ దేశాలకే సమస్యగా పరిణమించవచ్చు. రెండు దేశాల వద్దనున్న చెరో 160 అణ్వాయుధాలు యుద్ధక్షేత్రంలో వినియోగించవలసి వస్తే స్వల్పశ్రేణి వ్యవస్థలు కూడా కీలకంగా మారతాయి. అంతులేని తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి. సైనిక బలగాలను పెంచుకోవడం, విపరీతంగా నిధులు వెచ్చించడం, ఆయుధాగారాలను ఎప్పటికప్పుడు ఆయుధాలతో భర్తీ చేసుకోవడం ఇవన్నీ తీరని అనర్థాలే. అందుకనే భారత్‌పాకిస్థాన్ సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ప్రపంచ అగ్రదేశాలు సూచనలు ఇస్తున్నాయి.

# సిపాయిలు సింహాలై గర్జించిన రోజు



దుర్మార్గపు పాలకుల మోసాలు, నిరంకుశ దౌర్జన్యాలు, కుట్రపూరిత పన్నాగాలపై విసిగి వేసారిపోయిన ప్రజల గుండెల్లో విప్లవ జ్వాల రగిలింది! నరాలలో ప్రళయ రుధిరం ఉప్పొంగింది! బానిస సంకెళ్లను తెంచివేయడానికి, స్వేచ్ఛా భారతావనిని ఆవిష్కరించడానికి సింహాల్లా గర్జించడానికి ఎదురు చూస్తున్న ప్రజల ఆరాటమే ఈ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆ పిలుపే 1857 మే 10న భగ్గుమన్న సిపాయిల తిరుగుబాటు! ఇది కేవలం తిరుగుబాటు కాదు! భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమర శంఖారావం ! 1857 రాకమునుపే వలస పాలకులు ప్రజల ఆర్తనాదాలు, సమస్యలు పట్టించుకోకుండా కేవలం భారత సంపదను దోచుకోవడానికి కంకణం కట్టుకున్నారు. కంపెనీ స్థానిక ప్రజల జీవనాధారమైన కులవృత్తులను తుంగలో తొక్కారు. మన ఎగుమతులపై పిడుగులాంటి పన్నులు, వారి దిగుమతులపై నామమాత్రపు పన్నులు విధించి దేశఆర్థిక వ్యవస్థను ఛిద్రంచేశారు. వారి దుర్మార్గపు ఆర్థిక దోపిడీ, వివక్షాపూరిత పాలన, నూతన భూస్వామ్య విధానాలు ప్రజలకు నరకం చూపించాయి. వారి దుర్నీతి సామాజిక విధానాలు కూడా విప్లవానికి ఊపిరి పోశాయి. పాశ్చాత్య విద్య, సంస్కృతిని బలవంతంగా రుద్దే ప్రయత్నం ప్రజలలో తీవ్రమైన పరాయీకరణ భావనను కలిగించింది. సాంస్కృతిక విధ్వంసం సృష్టించారు. మత మార్పిడులను ప్రోత్సహించారు. విదేశీ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలిపశువులుగా వాడుకున్నారు. వేతనాలలో అమానవీయమైన తారతమ్యం చూపారు. భారతీయ సైనికులకు కనీసం పెన్షన్ కూడా లేదు. తమ హక్కులన్నీ కాలరాస్తున్నారన్న భావన పెరిగి ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఊగిపోయారు. అన్నింటా భారతీయుల కంటే యూరోపియన్లకే పట్టంకట్టారు. భూస్వామ్య దళారీలకు ఊడిగం చేస్తూ సామాన్య రైతుల ప్రయోజనాలను, హక్కులను కాలితోతన్నారు. రైతులను, వారి భూముల నుండి తరిమికొట్టారు. దీంతో ప్రజలు తమ భూమిని, వనరులపై తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించాలని ఉగ్రంగా పోరాడటానికి సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ రాబందులను నియమించి, దళారులు, వడ్డీ వ్యాపారులను పెంచి పోషించి, గిరిజన భూములను ఆక్రమించి, స్వదేశీ పరిశ్రమలను నేలమట్టం చేసి, పన్నుల భారం మోపి భూస్వాములకు, దళారులకే లాభం చేకూర్చే ఈస్టిండియా కంపెనీ దుర్మార్గపు పాలనను సహించలేక పాలనకు వ్యతిరేకంగా రైతులు, శ్రామికులు, గిరిజనులు, అన్ని మతాల ప్రజలు ఐక్యంగా తమను తాము కాపాడుకోవడానికి సాయుధ తిరుగుబాటుకు దిగారు.సన్యాసి తిరుగుబాటు, వెల్లూరు తిరుగుబాటు, పైకా తిరుగుబాటు వంటివి ఆ పోరాట స్ఫూర్తికి ప్రతీకలు. ఈ ప్రతిఘటన ఉద్యమాలలో వేర్వేరు ఆవేదనలు ఉన్నప్పటికీ వారందరిదీ ఒకే లక్ష్యం బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి సమాధి కట్టడం! కంపెనీ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి వారిని మరింతగా ప్రేరేపించాయి. కానీ 1857 లో జరిగిన తిరుగుబాటు భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో ఒక ప్రత్యేక అధ్యాయం. అది తాత్కాలికంగా విఫలమైనా స్వాతంత్ర్య పోరాటానికి తిరుగులేని పునాదులు వేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది –అదే మొదటి స్వాతంత్ర్య సంగ్రామం లేదా సిపాయిల విప్లవం! ఈ విప్లవం భూస్వామ్య స్వభావానికి భయపడి ప్రేక్షక పాత్ర పోషించారు. బ్రిటిష్ కంపెనీ సైన్యం ఉపయోగించిన ఆధునిక మారణాయుధాల ముందు మన సిపాయిల సంప్రదాయ ఆయుధాలు ఏ మాత్రం నిలువలేకపోయాయి.చక్రవర్తిగా ప్రకటించిన బహుదూర్ షా పోరాడే శక్తి లేని వృద్ధుడు కావడం కూడా ఒక కారణం. అనేక కారణాల వల్ల ఈ విప్లవం 1858 మధ్యలో దారుణంగా అణచివేయబడింది. ఈ విప్లవం భారత చరిత్రలో ఒక పెను తుఫానును సృష్టించింది. బ్రిటిషు దుర్మార్గులు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను రద్దు చేసి విక్టోరియా రాణి పాలనను ప్రవేశపెట్టారు. భారత పాలనా వ్యవహారాలను పర్యవేక్షించడానికి వైస్రాయిని నియమించారు. ఈ విధంగా భారతదేశం బ్రిటిషు సామ్రాజ్యవాదంలోకి కూరుకుపోయింది. కానీ, ఈ విప్లవం రగిలించిన స్వాతంత్ర్య కాంక్ష ఎందరో యోధులకు స్ఫూర్తినిచ్చింది. వారి పోరాట ఫలితంగానే 1947 ఆగస్ట్ 15న మనకు స్వేచ్ఛ లభించింది. ఆనాటి విప్లవకారుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది!

# సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర



'పురుషుల విద్య, ఇతర నైపుణ్యాలను మహిళలకు కూడా అందిస్తే మన సమాజం త్వరితగతిన ప్రగతిని సాధిస్తుంది. ఏ దేశ పురోగతని లెక్కించాలంటే ముందుగా మహిళల అభివృద్ధితో పోల్చి చూడాలి' అంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు ఇటీవల రుజువయ్యాయి. పాకిస్థాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణ, దాడుల్లో ప్రధాన నాయకత్వం వహించింది మహిళలన్న విషయం మనం చూశాం. సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఇది మహిళల సాధికారతకు నిదర్శనం. తాము ఎందులోనూ తక్కువ కాదని, సమానం మాత్రమే కాదని, అంతకన్న ఎక్కువని నిరూపించారు. సోఫియా ఖురేషి దేశంలోనే కాదు, ప్రపంచంలో ముఖ్యమైన సందర్భాల్లో భాగస్వామ్యం పొందారు. 2006లో కాంగోలో ఐక్యరాజ్య సమితి తరపున పీస్ కీపింగ్ మిషన్‌కు భారతదేశం తరపున నాయకత్వం వహించారు. వ్యోమిక సింగ్ చాలా సమయాల్లో వైమానిక దళంలో కీలక పాత్ర పోషించారు. ఇది మనం కళ్లారా చూసిన సంఘటనలు. వాళ్లిద్దరిని చూసి దేశం గర్విస్తున్నది. దేశంలో సగభాగం ఉన్న మహిళలు భూమి మీద, ఆకాశంలో సగమని ఇద్దరు సైనికాధికారులు మనకు రుజువు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. గత కొన్ని సంవత్సరాల వరకు సైన్యంలో మహిళలకు అంతగా ప్రాధాన్యం లేదు. అయితే చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ప్రస్తుతం అన్ని విభాగాల్లోకి మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇది కేవలం వారి ప్రతిభ ఆధారంగానే జరుగుతున్నది. భారత దేశంలో భవిష్యత్‌లో మహిళ శక్తిని అన్ని రంగాల్లో ప్రధానంగా చూడబోతోందనడానికి ఇది సాక్షం. గతంలో మహిళలకు, బాలికలకు ఎన్నో ఆంక్షలుండేవి. అయితే ఇన్ని పదుల సంవత్సరాల పోరాటం మహిళలను తల ఎత్తుకొని నిలబడేటట్టు చేసింది. మహిళా లోకం తల ఎత్తుకొని వాళ్లు నిలబడటం కాదు పురుషులు మహిళలను చూడాలంటే సమాన స్థాయిలో చూడటం కాదు, పురుషులు తల ఎత్తుకొని, వాళ్ల ఎదుగుదలను వీక్షించాల్సి వస్తుంది. ఇది శుభ పరిణామం. అంతేకాకుండా, విద్యా రంగంలో అమ్మాయిలు చూపిస్తున్న ప్రతిభ ఆశ్చర్యానందాలను కలిగిస్తున్నది. అది మెడిసిన్ కావచ్చు, ఇంజినీరింగ్ విద్య కావచ్చు. అన్నింట్లో బాలకలు, మహిళలు బాలురతో, పురుషులతో సమానం కాదు, కొన్ని సార్లు బాలికలదే హవా అంటూ దినపత్రికల్లో పతాక శీర్షికలు చదువుతున్నాం. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో మహిళలు ప్రదర్శిస్తున్న ప్రతిభ సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యుపిఎస్‌సి పరీక్షలు చాలా కష్టతరమైన పరీక్షగా ఉన్న విషయం అందరికీ తెలుసు. 1951లో మొదటిసారిగా యుపిఎస్‌సి పరీక్షల్లో ఒక మహిళ విజయం సాధించింది. 1927లో కేరళలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలోని పతనంతిట్టలో జన్మించిన ఆమె పేరు అన్నరాజం. మద్రాసు రాష్ట్రంలోని చెన్నైలో ఎం.ఎ ఇంగ్లీషు చదివి, యుపిఎస్‌సి పరీక్ష రాసి విజయం సాధించింది. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు హాజరైంది. అయితే అప్పటి యుపిఎస్‌సి చైర్మన్ ఆర్ఎన్ బెనర్జీ నాయకత్వంలోని నిపుణుల బృందం అన్నరాజంను ఇంటర్వ్యూ చేసింది. ఆమె ఇంటర్వ్యూలో ఎంపికైన తర్వాత కూడా యుపిఎస్‌సి ఆమెకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) ఇవ్వడానికి నిరాకరించింది. దానికి బదులు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) తీసుకోవాలని సూచించింది. అయితే అన్నరాజం ఆ సూచనను తిరస్కరించింది. దానితో వారికి అన్నరాజంకు ఐఎఎస్ ఇవ్వడం అనివార్యమైంది. ఆ తర్వాత ఆమె ముందుగా మద్రాసు రాష్ట్రంలో, ఆ తర్వాత ఢిల్లీలో చాలా కీలకమైన పదవులు పొంది దేశంలోనే మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా చరిత్ర సృష్టించింది. ఇది గతం అడ్డంకులు, అవరోధాలు, వివక్షలు, విమర్శలు అన్ని ఎదుర్కొని మహిళలు ఈ రోజు ఐఎఎస్ రంగం లో అద్వితీయమైన పురోగతిని సాధించారు.మహిళలు ఐఎఎస్ అధికారులుగా పనికి రారని 1951లో అన్నరాజంను అవమానపరిస్తే ఈ రోజు ఉప్పెన లాగా మహిళలు ఐఎఎస్ రంగాన్ని మహిళలదే అన్నట్టుగా విజయం సాధిస్తున్నారు. ఇందులో మహిళలకు రిజర్వేషన్ లేదు. పురుషులతో పోటీ పడాల్సిందే. గత పది సంవత్సరాల్లో ఐఎఎస్ రంగంలో మహిళలు సాధించిన ప్రగతి చూస్తే మన కళ్లను మనమే నమ్మలేం. 2018లో 24 శాతం మంది మహిళలు ఐఎఎస్‌లో ఎంపికైతే 2023 కు వచ్చేసరికి 34 శాతం వరకు ఎదిగారు. అయితే 2024 తుది పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22, 2025న ప్రకటించారు. అందులో మహిళలు 41 శాతం స్థానాలను సాధించారు.అంటే అయిదారు సంవత్సరాల్లో దాదాపు 17 శాతం ఎక్కువగా ఉద్యోగాలను సాధించుకున్నారు. అంతేకాకుండా గత నాలుగైదు సంవత్సరాలుగా చాలా సార్లు మొదటి రెండు స్థానాలను సాధించి, పురుషుల ఏకఛత్రాధిపత్యాన్ని దెబ్బకొట్టారు. 2024 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో మొదటి, రెండవ స్థానాలను సాధించడం మాత్రమే కాదు, మొదటి 25 మందిలో పదకొండు మంది మహిళలే. 2023 సంవత్సరంలో మొదటి ఐదు ర్యాంకుల్లో ఇద్దరు మహిళలే. ఇందులో మూడవ ర్యాంకు సాధించింది మన తెలంగాణ పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కావడం మనందరికీ తెలుసు. 2022 సంవత్సరంలో 25 మందిలో 14 మంది మహిళలు ర్యాంకులను సాధించుకున్నారు. ఇంకొక విషయం చెప్పుకోవాలి. మహిళల చైతన్యం, నిరంతర పోరాటాలు మరో విజయాన్ని సాధించిపెట్టాయి. వరకట్నం మహిళలకు, ముఖ్యంగా నూతన వధువులకు పెను శాపంగా ఉన్నది. ఇప్పటికీ దాని ప్రభావం కొనసాగుతూనే ఉన్నది. అయితే గృహ హింస చట్టం వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. కానీ ఇది మహిళలకు, ముఖ్యంగా ఎటువంటి శక్తిలేని వారికి ఇది ఒక రక్షణ కవచమైంది. అందువల్ల 2010లో 8391 వరకట్నం హత్యలు జరగగా, 2024 నాటికి అవి 6 వేలకు పడిపోయాయి.సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర కాని, అత్యున్నత అధికార యంత్రాంగం ఐఎఎస్‌లలో అద్భుతమైన ప్రతిభ కాని, వరకట్నం హత్యలను ఎదిరించి పోరాడిన తెగువ కాని మహిళల పురోగతికి అద్దం పడుతున్నాయి. ఇందుకు గల కారణాలు, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, దానితో నిర్మాణమైన చట్టాలు, విద్యా రంగంలో వాళ్లు చేస్తున్న కృషి, ఉద్యోగాల్లో వాళ్లు ప్రదర్శిస్తున్న చొరవ అన్ని కూడా ఈ ఎదుగుదలకు కారణాలే. దానితో పాటు పదుల సంవత్సరాల నుంచి ఎంతో మంది మహిళా నాయకులు, సంస్థలు సాగించిన నిరంతర సంఘర్షణ కూడా ఒక ప్రధాన కారణం. ఆడిపిల్ల పుడితే బెంబేలుపడిపోయే తల్లిదండ్రులు తక్కువయ్యారు. ప్రస్తుతం తల్లులైన మహిళలు, యువతులు ఎక్కువ మంది చదువుకున్నవారే. మగవాళ్లు తమ మూర?త్వాన్ని ప్రదర్శిస్తే తల వంచుకొని బాధపడే తరం కాదు. ఇది విద్య, ఉద్యమాల వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు ఆడపిల్ల అంటేనే ఆమడ దూరం పరుగెత్తే కుటుంబాలు తగ్గిపోయాయి. ఇదంతా ఒక పరిణామాన్ని సూచిస్తున్నది. గత వేల సంవత్సరాలుగా విద్య, జ్ఞానానికి దూరంగా వున్న మహిళలు ఈ రోజు వాటిని తమ ప్రతిభతో సొంతం చేసుకుంటున్నారు. మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడుతున్నారు. గతంలో కొడుకులు లేకుండా తమను పున్నామ నరకాల నుండి ఎవరు బయటపడేస్తారనే మూఢత్వం కొద్దిగానైనా నశించింది. నిజానికి చాలా సందర్భాల్లో కొడుకుల కన్న కూతుర్లే నయమని నిరూపించే ఘటనలు ఎన్నో ఉన్నాయి. నిజానికి కూతుకు లేకుంటే బాధపడే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువైంది. గత కొన్ని ఏళ్ల కిందట ఆడవాళ్లే పుట్టవద్దని మొక్కుకునేవారు. ఇప్పుడు ఒక్క ఆడపిల్ల అయినా కావాలని కోరుకుంటున్నారు. అందుకే వర్తమానంలో 2020 దశకంలో ఈ లోకానికి వస్తున్న ఆడ శిశువులు గతంలో లాగా వివక్షను ఎదుర్కొనే అవకాశాలు తక్కువ. గతంలో వద్దనుకున్నాం. కానీ ఇప్పుడు ఎంతో సంతోషంతో ఆహ్వానిస్తున్నాం. ఎందరో మహానుభావుల దార్శనికత, మరెందరో మహిళా నాయకుల త్యాగాలు నేటి ఆడపిల్లలకు రాచబాటలు వేస్తున్నాయి. అందుకే ఈ లోకానికి వస్తున్న నూతన ఆడ శిశువులకు ఆహ్వానం పలుకుదాం. భవిష్యత్ ఇక ఎంత మాత్రం పురుషులది కాదు. ఏకఛత్రాధిపత్యం అసలు కాదు. భవిష్యత్ మహిళలదే.

# టెస్టుల్లో అద్భుతం.. కానీ వన్డే, టీ20లలో ఇప్పటికీ అదే తీరు!



టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్ తీరుపై భారత మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ విమర్శలు గుప్పించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పంత్ ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడని అన్నాడు. వన్డే, టీ20 క్రికెట్‌లో సరైన షాట్ల ఎంపిక విషయంలో ఇప్పటికీ అతడు తడబడుతుండటం ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నాడు.

అత్యంత ఖరీదైన ఆటగాడిగా

ఐపీఎల్-2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఏకంగా రూ. 27 కోట్లకు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తద్వారా క్యాష్ రిచ్ లీగ్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఈ ఉత్తరాఖండ్ వికెట్ కీపర్ బ్యాటర్ చరిత్ర సృష్టించాడు.

చెత్త ప్రదర్శన

అయితే, ఆట విషయంలో మాత్రం పంత్ తుస్సుమనిపించాడు. ఇప్పటి వరకు పది ఇన్నింగ్స్ 12.80 సగటుతో.. 99.22 స్ట్రైక్‌రేటుతో 128 పరుగులే చేశాడు. పంత్ ఐపీఎల్ ఆడటం మొదలుపెట్టిన నాటి (2016) నుంచి అతడి కెరీర్‌లో ఇదే అత్యంత చెత్త ప్రదర్శన అని చెప్పవచ్చు.

టెస్టుల్లో అద్భుతం.. కానీ వన్డే, టీ20లలో మాత్రం వేస్ట్!

లక్నో కెప్టెన్‌గా ఫర్వాలేదనిపిస్తున్నా.. బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా పంత్ విఫలం కావడం తీవ్రమైన విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కామెంటేటర్ సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "వైట్ బాల్ క్రికెట్‌ను పూర్తిగా అర్థం చేసుకోవడంలో పంత్ తడబడుతున్న విషయాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. 50, 20 ఓవర్ల ఫార్మాట్లో అతడి ఆట గొప్పగా లేదు. అయితే, టెస్టు క్రికెట్‌లో మాత్రం అతడొక అద్భుతమైన బ్యాటర్. సంప్రదాయ ఫార్మాట్లో అతడి ఆటకు పేరు పెట్టే పనేలేదు. కానీ ఈ ఐపీఎల్ సీజన్లో అతడు అవుటైన విధానం చూస్తుంటే.. స్కూప్ షాట్లు ఆడేందుకు అతడు విఫలయత్నం చేసిన తీరును గమనించవచ్చు" అని స్టార్ స్పోర్ట్స్ షోలో పేర్కొన్నాడు.

వారం పాటు వాయిదా

అదే విధంగా.. రిషభ్ పంత్ బ్యాటింగ్ టెక్నిక్ సరిగా లేదని సంజయ్ బంగర్ ఈ సందర్భంగా విమర్శించాడు. తనలోని అత్యుత్తమ బ్యాటర్ ఆడే విధానాన్ని పంత్ మర్చిపోయాడని.. అందుకే ఇలా విఫలమవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. కాగా ఐపీఎల్-2025లో పంత్ సారథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని.. ఐదు గెలిచి.. ఆరింట ఓడింది. తద్వారా పది పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్-2025ని వారం పాటు వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే.

టీమిండియా తరఫున ఇలా..

టెస్టుల్లో రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటికి 43 మ్యాచ్‌లు ఆడి 2948 పరుగులు చేశాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఖాతాలో ఆరు టెస్టు సెంచరీలు ఉన్నాయి. అయితే, వన్డేల్లో 31 మ్యాచ్‌లలో కలిపి పంత్ కేవలం 871 పరుగులు మాత్రమే చేయగలిగాడు. 76 అంతర్జాతీయ టీ20లలో కలిపి 1209 పరుగులు సాధించగలిగాడు. ఇక ఐపీఎల్‌లో మొత్తంగా 122 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని 3412 రన్స్ తన ఖాతాలో జమ చేసుకున్నాడు.




# భారత్‌లో WTC ఫైనల్-2027!.. ఐసీసీ నిర్ణయం?




2021లో ట్రోఫీ తో కోహ్లి

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2027 ఫైనల్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోందా?.. అంటే భారత క్రికెట్ నియంత్రణ మండలి వర్గాల నుంచి అందుకు అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ మెగా మ్యాచ్‌ను నిర్వహించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు బీసీసీఐ.. అంతర్జాతీయ క్రికెట్ మండలి కి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.

**మేము నిర్వహిస్తాం**

గత నెలలో జింబాబ్వే వేదికగా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌కు భారత్ తరఫున అరుణ్ ధుమాల్ హాజరయ్యారు. ఈ క్రమంలో చర్చల్లో భాగంగా డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహణ పట్ల బీసీసీఐకి ఆసక్తి ఉందన్న విషయాన్ని ఆయన ఐసీసీ అధికారులకు చెప్పినట్లు 'ది గార్డియన్' కథనం పేర్కొంది.కాగా 2019లో తొలిసారిగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌ను ఆరంభించారు. ఇప్పటికి ఈ ఐసీసీ టోర్నీకి సంబంధించి మూడు సీజన్లు (2019-2021, 2021-23, 2023-25)ముగిశాయి. ఇందులో తొలి రెండు ఎడిషన్లలో టీమిండియా ఫైనల్‌కు వెళ్లింది.

ఈసారి అదీ లేదు

అయితే, 2021 టైటిల్ పోరులో న్యూజిలాండ్ చేతిలో.. అదే విధంగా 2023 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇక 2023-25 సీజన్‌లో మాత్రం భారత జట్టు ఫైనల్‌కు చేరలేకపోయింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో 3-0తో వైట్‌వాష్ కావడం.. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 3-1తో ఓడిపోవడం ఇందుకు ప్రధాన కారణం.

**మూడూ ఇంగ్లండ్‌లోనే**

ఈ క్రమంలో టీమిండియాపై పైచేయి సాధించిన ఆస్ట్రేలియా- సౌతాఫ్రికాతో కలిసి డబ్ల్యూటీసీ-2025 ఫైనల్‌కు చేరింది. ఇక ఇప్పటి వరకు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లన్నింటికీ ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చింది.సౌతాంప్టన్‌లోని రోజ్ బౌల్‌లో 2021, ది ఓవల్ మైదానంలో 2023 ఫైనల్‌ను నిర్వహించారు. ఈసారి ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో ఆసీస్- ప్రొటిస్ జట్లు టైటిల్ కోసం తలపడబోతున్నాయి. ఈ మెగా మ్యాచ్ తర్వాత టీమిండియా- ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టులతో డబ్ల్యూటీసీ 2025-27 సీజన్ ఆరంభం కానుంది.ఈ నేపథ్యంలో ఈసారి భారత్ ఫైనల్ చేరితే తాము ఆ మ్యాచ్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీసీసీఐ ఐసీసీకి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు.. "ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల సమావేశంలో డబ్ల్యూటీసీ ఫైనల్ 2027 బిడ్‌కు సంబంధించి భారత్ తమ ఆసక్తిని తెలియజేసింది.అరుణ్ సింగ్ ధుమాల్ బీసీసీఐ తరఫున ఐసీసీ ముందు ఈ ప్రతిపాదన ఉంచారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మన్‌గా.. బీసీసీఐ మాజీ కార్యదర్శి జై షా ఉన్నారు. కాబట్టి భారత్‌కు ఈ బిడ్ దక్కే అవకాశం ఉంది" అని ది గార్డియన్ పేర్కొంది.

**ఐసీసీ నిర్ణయం ఏమిటి?**

డబ్ల్యూటీసీ ఫైనల్-2027 వేదికను భారత్‌కు తరలించే విషయంలో ఐసీసీ మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. టీమిండియా ఈ మెగా మ్యాచ్‌కు అర్హత సాధిస్తే ఫర్వాలేదు..

అలా కాని పక్షంలో భారత్‌లో ఈ మ్యాచ్‌కు ఊహించిన స్థాయిలో ఆదరణ లభించదని ఐసీసీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అదే ఇంగ్లండ్‌లో అయితే.. వేసవిలో కౌంటీలతో పాటు ఈ మెగా పోరును వీక్షించేందుకు ప్రేక్షకులు స్టేడియానికి తరలివస్తారనే యోచనలో ఉన్నట్లు సమాచారం. కాబట్టి ఇంగ్లండ్‌నే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు సరైన వేదికగా ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈసారి టీమిండియా ఫైనల్‌కు చేరకపోవడంతో ఇంగ్లండ్ బోర్డుకు టికెట్ల రూపేణా వచ్చే ఆదాయం భారీగా తగ్గినట్లు వార్తలు వచ్చాయి. దాదాపు రూ. 45 కోట్లు మెరిలిబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) నష్టపోయినట్లు కథనాలు వచ్చాయి.

# టీమిండియా కెప్టెన్‌గా అతడే ఉండాలి: అనిల్ కుంబ్లే




టెస్టుల్లో గత సిరీస్‌లలో వరుస పరాభవాలు చవిచూసిన టీమిండియా.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ -2025 ఫైనల్‌కు దూరమైంది. ఈ క్రమంలో డబ్ల్యూటీసీ తాజా ఎడిషన్‌ను విజయంతో ఆరంభించాలని పట్టుదలగా ఉంది. ఇక 2025-27 సీజన్లో భాగంగా తొలుత ఇంగ్లండ్ తో తలపడనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 20 నుంచి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. అయితే, ఈ కీలక సిరీస్‌కు రోహిత్ శర్మ అందుబాటులో ఉంటాడని.. అతడినే కెప్టెన్‌గా కొనసాగిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కానీ అనూహ్యంగా రోహిత్ బుధవారం అధికారికంగా టెస్టులకు వీడ్కోలు పలికాడు.

**రేసులో నలుగురు!**

ఈ నేపథ్యంలో టీమిండియా టెస్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వారసుడు ఎవరన్న అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. యువ ఆటగాళ్లు శుబ్‌మన్ గిల్, రిషభ్ పంత్ లకు అవకాశం ఇవ్వాలని కొంత మంది మాజీలు సూచిస్తుంటే.. మరికొంత మంది మాత్రం సీనియర్లైన కేఎల్ రాహుల్ లేదా పేస్‌దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రాకు పగ్గాలు ఇవ్వాలంటున్నారు.

కాగా బుమ్రా ఇటీవలి కాలంలో ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడిపై పనిభారం పడకుండా ఉండేందుకు వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తొలగించాలని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి తరుణంలో భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే మాత్రం బుమ్రాకు మద్దతుగా నిలిచాడు.

టీమిండియా కెప్టెన్‌గా అతడే ఉండాలి

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు బుమ్రాను కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐకి సూచించాడు. ఈ మేరకు.. "ఫాస్ట్ బౌలర్‌గా సుదీర్ఘకాలం కొనసాగడం అంత సులువేమీ కాదు. గాయాల బెడద వేధిస్తూనే ఉంటుంది.

ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత చాన్నాళ్లు విరామం తీసుకున్న అనంతరం బుమ్రా మళ్లీ ఐపీఎల్‌తో తిరిగి ఆటలో అడుగుపెట్టాడు. అతడికి ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయన్న మాట వాస్తవమే.

అయితే, కనీసం ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మాత్రం కెప్టెన్‌గా అతడికే బాధ్యతలు అప్పగించండి. ఆ తర్వాత ఫిట్‌నెస్ విషయంలో సమస్యలు తలెత్తితే ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోండి" అని కుంబ్లే ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో పేర్కొన్నాడు.

కాగా బుమ్రాపై పనిభారం తగ్గించే క్రమంలో ఇంగ్లండ్‌లో అత్యధికంగా మూడు మ్యాచ్‌లలో మాత్రమే అతడిని ఆడించాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. కాబట్టి ఒకవేళ అతడిని కెప్టెన్‌ను చేస్తే.. మధ్యలోనే మరొకరిని సారథిగా నియమించాల్సి వస్తుందనే కారణంతో.. బుమ్రా పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదని సమాచారం.

**ఐదు టెస్టులూ ఆడకపోతే ఏంటి?**

అయితే, బుమ్రా నిజంగానే ఇంగ్లండ్‌లో ఐదు టెస్టులూ ఆడకపోవచ్చన్న కుంబ్లే.. కెప్టెన్‌గా నియమించేందుకు అదేమీ అడ్డుకాకపోవచ్చని పేర్కొన్నాడు. బుమ్రా గైర్హాజరీలో వైస్ కెప్టెన్ సారథిగా బాధ్యతలు తీసుకుంటాడని.. ఇందులో ఎలాంటి సమస్యా ఉండదని అభిప్రాయపడ్డాడు. కాగా బుమ్రా గతంలో ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా రోహిత్ శర్మ గైర్హాజరీలో సారథిగా బాధ్యతలు నిర్వర్తించాడు. కెప్టెన్‌గా.. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో భారత్‌ను గెలిపించిన ఈ రైటార్మ్ పేసర్.. సిడ్నీ టెస్టులో మాత్రం జట్టుకు విజయం అందించలేకపోయాడు. ఇక టీమిండియా గత రెండు టెస్టు సిరీస్‌లలో ఘోర ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో కనీవినీ ఎరుగని రీతిలో 3-0తో వైట్‌వాష్‌కు గురికావడం సహా.. ఆసీస్ పర్యటనలో పదేళ్ల తర్వాత బోర్డర్- గావస్కర్ ట్రోఫీ(3-1)ని చేజార్చుకుంది. ఈ రెండు సిరీస్‌లలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా, ఆటగాడిగా పూర్తిగా విఫలమయ్యాడు.

# పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు.. త్వరలోనే ఐపీఎల్ మళ్లీ మొదలు: గంగూలీ



ఐపీఎల్-2025 ని వాయిదా వేస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాన్ని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్వాగతించాడు. దేశ సరిహద్దుల వెంబడి నెలకొన్న యుద్ధ పరిస్థితుల దృష్ట్యా బోర్డు సరిగ్గా స్పందించిందని పేర్కొన్నాడు. అయితే, త్వరలోనే ఈ మెగా టోర్నీ మళ్లీ మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశాడు.

**దాయాది దుశ్చర్యలు**

పాకిస్తాన్‌కు ఎక్కువ కాలం పోరాడే శక్తి లేదని.. కాబట్టి త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని గంగూలీ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. కాగా పహల్గామ్ ఉగ్రదాడికి బదులు తీర్చుకునేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని దాదాపు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది.

ఉగ్రవాదులను ఏరివేసే క్రమంలో భారత్ చేపట్టిన ఈ చర్యను దాయాది జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అనుచితంగా దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో దాయాది పాక్ దుశ్చర్యలకు భారత్ గట్టి సమాధానమిస్తోంది. దీంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారి.. రణరంగాన్ని తలపిస్తోంది. ముఖ్యంగా సరిహద్దుల వెంబడి పాక్ ఎక్కువగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతూ.. సామాన్యులు, సైనిక స్థావరాలను టార్గెట్ చేస్తోంది. భారత్ ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ఈ నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్న ధర్మశాల స్టేడియంలో గురువారం పంజాబ్ కింగ్స్- ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వారం రోజుల పాటు లీగ్‌ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది.

**పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు**

ఈ పరిణామాలపై స్పందించిన బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ బీసీసీఐ భారత, విదేశీ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ?త్వరలోనే లీగ్ మళ్లీ మొదలు కావాలని ఆకాంక్షిద్దాం. ప్రస్తుతం టోర్నీ ప్లే ఆఫ్స్ దశలో ఉంది. ఇలాంటి తరుణంలో ధర్మశాల, చండీగఢ్, ఢిల్లీ, రాజస్తాన్, జైపూర్ వంటి ప్రాంతాలు మినహా.. మిగతా చోట్ల ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఉంది. కాలక్రమేణా పరిస్థితులు చక్కబడతాయనే విశ్వాసం ఉంది. ఎందుకంటే పాకిస్తాన్ ఇలాంటి పరిస్థితులను, ఒత్తిడిని ఎక్కువ కాలం భరించలేదు. ఆ దేశానికి అంతటి సామర్థ్యం లేదు. కాబట్టి బీసీసీఐ కచ్చితంగా ఐపీఎల్-2025ని పూర్తి చేస్తుంది" అని గంగూలీ ధీమా వ్యక్తం చేశాడు.

**సురక్షితంగా ఢిల్లీకి**

ఇదిలా ఉంటే.. ధర్మశాలలో మ్యాచ్ రద్దు కాగానే.. బీసీసీఐ పంజాబ్- ఢిల్లీ ఆటగాళ్లను సురక్షితంగా ఢిల్లీకి చేర్చింది. అత్యంత భద్రత నడుమ వందే భారత్ రైలులో ఆటగాళ్లను తరలించింది. కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్-2025లో ఇప్పటికి 57 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ రేసులో ముందున్నాయి. మరోవైపు.. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేట్ అయిపోయాయి. మిగతా మ్యాచ్‌లలో ఢిల్లీ, కోల్‌కతా, లక్నో జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి.

# మిగిలిన మ్యాచ్‌లు మేము నిర్వహిస్తాం: బీసీసీఐకి ఆఫర్!

ధర్మశాల స్టేడియం

ఐపీఎల్-2025 లో మిగిలిన మ్యాచ్‌ల నిర్వహణ ఎప్పుడన్న అంశంపై క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికి ఈ సీజన్‌లో లీగ్ దశలో భాగంగా 58 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో టోర్నీ వాయిదా పడిన విషయం తెలిసిందే.

అందుకే వాయిదా

ఓవైపు యుద్ధం జరుగుతుండగా.. మరోవైపు వినోదం కోసం ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడం సరికాదని భావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతుగా నిలిచే క్రమంలో వారం రోజుల పాటు ఐపీఎల్-2025ని వాయిదా వేస్తున్నట్లు శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు బీసీసీఐని సంప్రదించినట్లు సమాచారం. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో మిగిలిన పదహారు మ్యాచ్‌లకు తాము ఆతిథ్యం ఇస్తామని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

మిగిలిన మ్యాచ్‌లు మేము నిర్వహిస్తాం

ది గార్డియన్ కథనం ప్రకారం.. ఈసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ గౌల్డ్ బీసీసీఐ అధికారులను సంప్రదించి.. ఐపీఎల్-2025లో మిగిలిన మ్యాచ్‌ల నిర్వహణ గురించి ప్రతిపాదనలు చేశారు. బీసీసీఐకి అభ్యంతరం లేకపోతే తమ దేశంలో ఈ మ్యాచ్‌లను నిర్వహిస్తామని తెలిపారు. "వారం రోజుల తర్వాత కూడా ఐపీఎల్-2025ను పునఃప్రారంభించేందుకు పరిస్థితులు అనుకూలించకపోతే.. ఈసీబీ ఆ బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. సెప్టెంబరులో మిగిలిన మ్యాచ్‌లను తాము పూర్తి చేస్తామని ఈసీబీ వర్గాలు వెల్లడించాయి" అని ది గార్డియన్ పేర్కొంది. కాగా మార్చి 22న మొదలైన




ఐపీఎల్ పద్దెనిమిదవ ఎడిషన్ మే 25తో ముగియాల్సి ఉంది. అయితే, సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో ధర్మశాలలో మే 8 నాటి పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ మధ్యలోనే రద్దు చేశారు. ఈ క్రమంలో టోర్నీని నిరవధికంగా వాయిదా వేస్తారనే వార్తలు రాగా.. వారం పాటు నిలిపివేస్తున్నట్లు పేర్కొంది.

ఢిల్లీకి చేరుకున్నారు

ఇదిలా ఉంటే.. పంజాబ్- ఢిల్లీ ఆటగాళ్లతో సహా సహాయక సిబ్బంది మొత్తాన్ని వందే భారత్ రైలులో జలంధర్ నుంచి ఢిల్లీకి సురక్షితంగా తరలించారు. ఇక కొంత మంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు వెళ్లాలని భావిస్తుండగా.. ఫ్రాంఛైజీలు అందుకు సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు.. దాడులకు బరితెగించిన పాకిస్తాన్‌కు భారత్ దీటుగా సమాధానం ఇస్తుండటంతో దాయాది ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ సూపర్ లీగ్-2025ని ఇప్పటికైతే నిలిపివేస్తున్నట్లు పాక్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
సోమవారం - 12 - మే - 2025

# Cinema



## సవాల్ విసిరే పాత్రలకే సై!

బాలీవుడ్ లో అనన్యా పాండే కెరీర్ మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగిపోతుంది. జయాపజయాలను బ్యాలెన్స్ చేస్తూ ముందుకెళ్తుంది. టాలీవుడ్ లో కలిసి రాలేదు కానీ, బాలీవుడ్ లో మాత్రం మంచి కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఇటీవలే 'కేసరి చాప్టర్ 2'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. ఇందులో అమ్మడి పాత్రకు మంచి పేరొచ్చింది. నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతోనే ఇది సాధ్యమైంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా అనన్యా పాండేలో చాలా మార్పులు తీసుకొచ్చినట్లు ఆమె మాటల్లో కనిపిస్తుంది. కథల విషయంలో ఎలా వ్యవహరించాలి? అన్నది ఈ సినిమా ఓ అవగాహన ఇచ్చిందని తెలిపింది. 'బ్యాడ్ న్యూ'జ్, 'కాల్ మీ బె' లాంటి చిత్రాల్లో ఇప్పటి వరకూ తాను చేసినవి కేవలం కామెడీ పాత్రలని... గ్లామరస్ పాత్రల్లో నటిస్తే కేవలం అనుభూతి మాత్రమే వస్తుందదంది. కానీ 'కేసరి' లాంటి సినిమాలో సవాల్ విసిరే పాత్ర చేస్తే అసలైన నటి బయటకు వచ్చిందని అభిప్రాయపడింది. అది సవాల్ గా ఉండాలి తప్ప సునాయాసంగా ఉండకూడదంది. శక్తి వంతమైన పాత్రలు పోషించినప్పుడే ఏ నటిలోనైనా అసలైన నటి బయటకు వస్తుందని తెలిసింది. కెరీర్ కొత్తలో ఇలాంటివి తెలియక తప్పులు జరగడం సహజమైనా? ఇప్పుడున్న పోటీలో అలాంటి తప్పులు ఆరం భంలో కూడా చేయకూడదని అభిప్రాయపడింది. అలాంలా చేస్తే అవకాశాలు రావడం కష్టమంది. మొత్తానికి అనన్యలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో ఎంతో దూకుడుగా వ్యవరించిన అమ్మడు ఇప్పుడా దూకుడు కూడా తగ్గించింది. ప్రోఫెషనల్ కెరీర్ లోనే కాదు...పర్సనల్ కెరీర్ లోనే అనన్య లో చాలా మార్పులొచ్చాయని ఆమె ని దగ్గర నుంచి చూసే స్నేహితులు అభిప్రాయపడుతున్నారు. మార్పు మంచిదే కదా. 'లైగర్' సినిమాతో అనన్యా పాండే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.



## వీడీ14: పోస్టర్ తోనే కిక్కిచ్చారుగా..



విజయ్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా ఫ్యాన్స్ కు %ఎణ%14 మేకర్స్ మంచి కిక్కిచ్చారు. అతని కొత్త సినిమాకు సంబంధించి టీమ్ ఈ రోజు ఓ స్టన్నింగ్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో "దేవుళ్లు అతనికి శక్తినిచ్చారు, యుద్ధం అతనికి లక్ష్యాన్నిచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌తో విజయ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. రాహుల్ సంకృత్యాయన్ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ సినిమా మైత్రి మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు నిర్మిస్తున్నాయి.

'వీడీ14' పోస్టర్ తోనే అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ ఫిట్నెస్ చూస్తుంటే రణరంగంలో ఓ యోధుడిలా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాను సూచిస్తోంది. "దేవుళ్లు అతనికి శక్తినిచ్చారు, యుద్ధం అతనికి లక్ష్యాన్నిచ్చింది" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, వీడీ14 ట్రెండ్‌గా మారింది. సినిమా టీమ్ విజయ్ దేవరకొండకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ ఈ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. రాహుల్ సంకృత్యాయన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు, ఈ సినిమా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోందని సమాచారం. మైత్రి మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో భూషణ్ కుమార్, కృషన్ కుమార్, శివ్ చానన, నీరజ్ కల్యాణ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైనట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ ఈ సినిమా కోసం ఓ కొత్త లుక్‌లో సిద్ధమవుతున్నాడు. సినిమాలో అతను ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నాడని, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో అభిమానులను ఆకట్టుకుంటాడని టాక్. విజయ్ గత సినిమాలైన 'ఫ్యామిలీ స్టార్', 'ఖుషి' మిక్స్‌డ్ రెస్పాన్స్‌ను సాధించాయి, కానీ 'వీడీ14'తో మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయాలని అతను భావిస్తున్నాడు.

ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ కానుందని అంటున్నారు. సోషల్ మీడియాలో విజయ్ దేవరకొండ బర్త్‌డే సెలబ్రేషన్స్, 'వీడీ14' పోస్టర్‌తో సందడి చేస్తున్నాయి. ఇక రౌడి స్టార్ ట్యాగ్‌తో అభిమానులు విషెస్ వెల్లువెత్తిస్తున్నారు.

ఈ సినిమా కోసం అతను ఫిట్‌నెస్‌పై ఎక్కువ దృష్టి పెట్టాడని, రాహుల్ సంకృత్యాయన్ అతని ఎనర్జీని సరైన విధంగా వాడుకునేలా స్క్రిప్ట్ రెడీ చేశాడని సమాచారం. మొత్తంగా, 'వీడీ14' పోస్టర్, ట్యాగ్‌లైన్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్నాయి.

## 'సింగిల్' బాక్సాఫీస్.. మొదటి రోజే సెన్సేషనల్ కలెక్షన్స్




శ్రీ విష్ణు హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'సింగిల్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రారంభాన్ని సాధించింది. కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ కామెడీ రైడ్ రిలీజ్ అయిన మొదటి రోజే 4.15 కోట్ల రూపాయల గ్రాస్‌ను వసూలు చేసి యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ లో సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. అల్లూ అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, కాల్యా ఫిలింస్ బ్యానర్లపై వచ్చిన ఈ సినిమాకు మొదటి నుంచి మంచి బజ్ కనిపించింది. టీజర్స్, ట్రైలర్స్ నుంచే ఈ సినిమా అంచనాలను పెంచింది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్ కాంబినేషన్ లో వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యంగ్ ఆడియన్స్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ప్రేక్షకులు కూడా థియేటర్లకు రావడం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సిటీ ఆడియన్స్ లోనే కాకుండా, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే రికార్డ్ అయ్యాయి. బుక్‌మైషోలో 24 గంటల్లో 50,000కు పైగా టిక్కెట్లు అమ్ముడవ్వడం, డే 2లో కూడా ఇదే జోరు కొనసాగడం చూస్తే వీకెండ్‌లో మరింత పెద్ద నంబర్లు రాబట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆదివారం కలెక్షన్లు ఎక్కువయ్యే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చెప్పాలంటే, ఈ సినిమా మాస్, యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ అందరిని ఆకట్టుకుంటూ, అన్ని కేంద్రాల్లో మంచి ఆక్యుపెన్సీని సాధిస్తోంది. ఈ సమయంలో, థియేట్రికల్ మార్కెట్ సంక్లిష్టంగా ఉన్నా కూడా 'సింగిల్' కేవలం పాజిటివ్ మౌత్ టాక్, ఫన్ ఫుల్ కంటెంట్, ఆకర్షణీయమైన పెర్ఫార్మెన్స్‌లతోనే ఈ స్థాయిలో రాణించడం విశేషం. శ్రీచరణ్ పాకాల సంగీతం, విభిన్న స్క్రీన్‌ప్లే కూడా సినిమాకు అదనపు బలంగా నిలిచాయి. ముఖ్యంగా లైట్ కామెడీని ఇష్టపడే ప్రేక్షకులకీ, శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చూడడానికి వచ్చిన ఫ్యాన్స్‌కీ ఈ సినిమా కిక్కిచ్చేసింవిష్ణు కామెడీ టైమింగ్ చూడడానికి వచ్చిన ఫ్యాన్స్‌కీ ఈ సినిమా కిక్కిచ్చేది. ఈమధ్య కాలంలో ఫ్యామిలీ ఆడియెన్స్ మొత్తం కలిసి చూసే సినిమాలు అంతగా క్లిక్ కాలేదు. కానీ ఇప్పుడు సింగిల్ మూవీ అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక శ్రీవిష్ణు కంటెంట్ కింగ్ అని మరోసారి నిరూపించాడు. సమ్మర్ లో పెద్దగా పోటీ ఇచ్చే సినిమాలు కూడా లేకపోవడంతో సినిమా వీకెండ్ తరువాత కూడా హాలిడేస్ ను యూజ్ చేసుకునే అవకాశం ఉంది.

## కంగన కోసం గ్లోబల్ బ్యూటీ దిగొస్తుందా!



బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ హాలీవుడ్ ఎంట్రీ కి రెడీ అవుతోంది. కంగన ప్రధాన పాత్రలో - బ్లెస్డ్ బి ది ఈవిల్ - అనే ఇంగ్లీష్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కంనగ కోసం లయన్ మూవీస్ ప్రత్యేకంగా సిద్దం చేసిన స్క్రిప్ట్ ఇది. గర్భస్రావం తర్వాత బిడ్డను కోల్పోయిన బాధలో ఓ జంట ఉంటుంది. మళ్లీ కొత్త జీవితం ప్రారంభించాలనుకుంటున్న వారిని ఓ దుష్ట శక్తి ఎలాంటి తిప్పలు పెడుతుంది అనే కథాంశం చుట్టూ తిరుగుతుంది. అతీంద్రీయ శక్తులు...జానపద కథల నేపథ్యంలో అనురాగ్ రుద్ర తెరెక్కిస్తున్నాడు. ట్రైలర్ పోసీ, స్కార్లెట్ రోజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ వేసవిలోనే చిత్రాన్ని న్యూయార్క్ లో ప్రారంభించా లనుకుం టున్నారు. అమెరికాలోని చిత్ర నిర్మాణాలకు ట్రంప్ విధించిన టారిఫ కు సంబంధించిన పనులు పూర్తయిన వెంటనే లాంచింగ్ కార్యక్రమం ఉంటుంది. అయితే ఈ సినిమా లో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కూడా నటిస్తుందనే ప్రచారం బాలీవుడ్ లో మొదలైంది. ఇంగ్లీష్ లో చేస్తోన్న చిత్రం కావడం తో కంగన పీసీని ఓ గెస్ట్ రోల్ పోషించమని రిక్వెస్ట్ చేసిందట. పీసీ కూడా నో చెప్పలేదని సమాచారం. సమయం దొరికితే కచ్చితంగా చేస్తామని మాట ఇచ్చిందట. ఈ సినిమా షూటింగ్ అంతా కూడా న్యూయార్క్ లోనే ఉంటుంది. ప్రారంభోత్సవం కూడా అక్కడే జరుగుతుంది. కాబట్టి పీసీ కి పెద్దగా సమస్య ఉండదు. ఎందుకంటే ప్రియాంక చోప్రా కాపురం కూడా న్యూయార్క్ లోనే ఉంటుంది. ఈ మధ్యనే ఎస్ ఎస్ ఎంబీ 29 సినిమాకు ఒకే చెప్పడంతో హైదరాబాద్ వచ్చి వెళ్తుంది. ప్రస్తుతం షూటింగ్ లేకపోవడంతో ప్రియాంక అమెరికాలోనే ఉంది. జూన్ నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. మళ్లీ అప్పుడు ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. ఈ లోగా కంగన సినిమా ప్రారంభోత్సవం జరగుతుందని తెలుస్తుంది.

## 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?



డబుష్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన %-%రొమాంటిక్%-% మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది.

ఆ తరువాత నాగశౌర్యతో చేసిన - లక్ష్య - , వైష్ణవ్ తేజ్‌తో చేసిన - రంగ రంగ వైభవంగ - కూడా అదే కోలలో చేరి కేతికని తవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసిన - బ్రో - కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన - రాబిన్ హుడ్%-%లో %-%అదిదా సర్‌ప్రైజ్ - అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది.

అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన - సింగిల్ - రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, - లవ్ టుడే - ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది.

చాలా రోజుల తరువాత కేతిక శర్మకు - సింగిల్ - తో సక్సెస్ లభించింది. దీంతో హాట్ లేడీగా పేరు తెచ్చుకున్న కేతిక ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న సింగిల్ వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని నమోదు చేస్తుండటంతో ఇక కేతిక కెరీర్ టర్న్ అయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

ఈ మూవీ తరువాత కేతిక తమిళ డైరెక్టర్ రాజేష్ ఎం.సెల్వ డైరెక్షన్‌లో ఓ మూవీ చేస్తోంది. ఇది కూడా హిట్ అనిపించుకుంటే తెలుగులో కేతికకు ఇక తిరుగుండదన్నమాటే.

## ఇదేం స్పీడ్ నాని?.. ఆ డైరెక్టర్ తోనే మళ్లీ..



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని స్పీడ్ ఇప్పుడు మామూలుగా లేదని చెప్పాలి. వరుస సినిమాలతో ఓ రేంజ్ లో దూసుకుపోతున్నారు. ఓ మూవీ సెట్స్ పై ఉండగానే.. మరొకటి లైనప్ లోకి యాడ్ చేస్తున్నారు. నాన్ స్టాప్ షూటింగ్స్ లో పాల్గొంటూ బిజీగా గడుపుతున్నారు. అదే సమయంలో వరుస హిట్స్ అందుకుంటున్నారు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న నాని.. రీసెంట్ గా హిట్ -3 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నెవ్వర్ బిఫోర్ అవతార్ లో కనిపించిన ఆయన.. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. వరుసగా నాలుగో హిట్ ను తన ఖాతాలో వేసుకుని సత్తా చాటారు నేచురల్ స్టార్. కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న నాని.. ఆ తర్వాత శ్రీకాంత్ తెరకెక్కించనున్న ప్యారడైజ్ మూవీని పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత సుజీత్ సినిమాను స్టార్ట్ చేయనున్నారు. అలా వరుసగా వివిధ సినిమాలను లైన్ లో పెట్టేశారు నాని. అయితే ఆయన.. హిట్-3 డైరెక్టర్ శైలేష్ కొలనుతో మరో మూవీ చేయనున్నారు. రీసెంట్ గా హిట్ 3 సక్సెస్ మీట్ జరగ్గా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కచ్చితంగా శైలేష్ తో మరో సినిమా ఉంటుందని తెలిపారు. కానీ ఈ సారి హిట్ 3 లాంటి మూవీ కాదని క్లారిటీ ఇచ్చారు. ఫుల్ కామెడీ ఎంటర్టైనర్ తో తామిద్దరం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చెప్పారు. రీసెంట్ గా శైలేష్ స్టోరీ లైన్ చెప్పినట్లు వెల్లడించారు. ఆ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో ఇంకా తెలియదని అన్నారు. కానీ సినిమా మాత్రం బాగుంటుందని అప్పుడే చెప్పేశారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో హిట్ 3 కాంబినేషన్ లో నాన్ వైలెన్స్ మూవీ లోడింగ్ అంటూ అనేక మంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక దసరా సినిమాకు గాను తనలో మాస్ ను బయటపెట్టిన నాని.. ఇప్పుడు హిట్-3 సినిమాలో అటు మాస్.. ఇటు వైలెన్స్ రెండూ చూపించారు. అప్ కమింగ్ ప్యారడైజ్ లో అయితే నాని కొత్త అవతార్ లో కనిపించనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. అయితే తాను అన్ని జోనర్స్ సినిమాలు చేస్తానని కొద్ది రోజుల క్రితం చెప్పారు. అందుకు తగ్గట్లే ఇప్పుడు శైలేష్ కొలను కామెడీ ఎంటర్టైనర్ చేయనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com